



PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 168, పేజీలు - 08
శుక్రవారం, నవంబర్ 28, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD





# 'లెటర్ గేమ్' వెనుక కోట్ల డీల్!

## (రెవెన్యూ యంత్రాంగంపై భారీ ముడుపుల ఆరోపణలు!)

- 38 గుంటల భూమి రక్షణకు బదులు, నిర్మాణ సంస్థకు రెడ్ కార్పెట్!
- కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయని అధికారులు, అంతులేని అనుమానాలు!
- నిర్లక్ష్యం.. కాదు, అవినీతి! మేడ్చల్ జిల్లా కలెక్టర్ గారూ! మీపై మీకే..?



**ప్రభుత్వ భూమిపై నిర్మాణ సంస్థ అరాచకం! రెండేళ్లుగా 'సర్వే'కు సైతం ముహూర్తం దొరకలేదంటే మీ చేతకానితనం కాదా.? ప్రజా ఆస్తిని రక్షించాల్సిన యంత్రాంగమే, కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేటు సంస్థలకు అప్పగించడానికి రెడ్ కార్పెట్ పరుస్తోందంటే, ఈ వ్యవస్థ ఎంతగా కుళ్లిపోయిందో అర్థమవుతోంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కిందిస్థాయి రెవెన్యూ అధికారి వరకు ప్రతి ఒక్కరూ కబ్జాదారులతో చేతులు కలిపారని సామాజిక కార్యకర్త బాబా గౌడ్ ఆరోపించారు. రెండేళ్ల క్రితం (2023 డిసెంబర్) బయటపడిన స్పష్టమైన కబ్జా వ్యవహారంపై ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం 'సాధారణ నిర్లక్ష్యం' కాదుబీ ఇది పచ్చి అవినీతి! కోట్ల రూపాయల 'డీల్' వెనుక జరిగిన చీకటి ఒప్పందం! కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా సర్వేను నిలిపివేశారంటే, ఆ అధికారికి ఎంత ధైర్యం.? ఆ ధైర్యం వెనుక ఉన్న 'బడా లంచం' బాగోతంపై జిల్లా కలెక్టర్.. మీకు కనువిప్పు కలిగేదెప్పుడు.? మీ వ్యవస్థ ఈ స్థాయిలో పతనం చెందితే, మీ పదవికి మీరు న్యాయం చేస్తున్నారా.? ప్రజాధనాన్ని రక్షించడంలో విఫలమైనందుకు సిగ్గుపడాలి! ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి, కేవలం ఉత్తర ప్రత్యుత్తరాలతో కాల యాపన చేసి, కబ్జాదారులకు సహకరిస్తున్న ఈ అవినీతి అధికారులందరిపైనా తక్షణమే ఏసీబీ విచారణకు ఆదేశించాలని బాబా గౌడ్ డిమాండ్ చేసారు.**




తరువాత వార్త కథనం చదవండి..

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారంలో గత రెండేళ్లుగా (2023 డిసెంబర్ నుండి) రెవెన్యూ యంత్రాంగం అనుసరిస్తున్న తీరు సాధారణ నిర్లక్ష్యం కాదని, దీని వెనుక భారీగా ముడుపుల బాగోతం దాగి ఉందన్న అనుమానాలు ఇప్పుడు బలపడుతున్నాయి. నిజాంపేట గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 332, 334లలోని సుమారు 38 గుంటల ప్రభుత్వ స్థలాన్ని 'పావని' నిర్మాణ సంస్థ కబ్జా చేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నా, కలెక్టర్‌తో సహా ఏ అధికారి కూడా క్షేత్ర స్థాయిలో కఠిన చర్యలు తీసుకోకపోవడం అక్రమార్కులకు రెడ్ కార్పెట్ పరిచినట్లు స్పష్టమవుతోందని సామాజిక కార్యకర్త బాబా గౌడ్ ఆరోపించారు. ప్రజా ఆస్తిని రక్షించాల్సిన రెవెన్యూ అధికారులు భారీగా ముడుపులు తీసుకొని అక్రమ నిర్మాణ సంస్థకు సహకరిస్తున్నారా? అన్న పౌర సమాజం యొక్క ఘాటైన విమర్శలకు ఈ 'లెటర్ గేమ్' (ఉత్తర ప్రత్యుత్తరాలు) వ్యవహారం మరింత బలం చేకూరుస్తోంది.

### 'నిర్లక్ష్యం' ముసుగులో చీకటి ఒప్పందం!

పదే పదే ఫిర్యాదులు, పత్రికా కథనాలు వచ్చినప్పటికీ, జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కిందిస్థాయి తహసిల్దార్ వరకు ఎవరూ నిర్మాణాలు నిలిపివేయడానికి, డిమార్కేషన్ చేసి కబ్జాను తొలగించడానికి పూనుకోకపోవడం, అధికారుల జేబులు నిండిపోయాయనడానికి తిరుగులేని నిదర్శనంగా కనిపిస్తోంది.

### నిర్ణయాన్ని వాయిదా వేయడం వెనుక రహస్యం ఏమిటి.?

2023 డిసెంబర్ నుండి 2025 నవంబర్ వరకు, రెండు సంవత్సరాల కాలంలో ఒకే ఒక్క లేఖ రాసి చేతులు దులుపుకోవడానికే పరిమితమైన తహసిల్దార్, ఆర్డీఓ మరియు సర్వే అధికారులు, కబ్జాదారుల నుండి ఎంత మొత్తంలో లంచం తీసుకున్నారనేది జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

### కలెక్టర్ ఆదేశాలకు దిక్కులేదా.?

14/11/2024న జిల్లా కలెక్టర్ స్వయంగా డిమార్కేషన్ కొరకు సర్వే అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చినా, ఆ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే చేయకుండా నిలిపివేయడం వెనుక అసాధారణ ఒత్తిడి లేదా బడా లంచం ఉందనేది బహిరంగ రహస్యం. ఉన్నతాధికారి ఆదేశాలను ధిక్కరించేంత ధైర్యం వారికి ఎలా వచ్చింది? ఇది వ్యవస్థలోని విశ్వసనీయత కూలిపోవడానికి నిదర్శనం కాదా.?

### ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ దేనికి.?

ప్రభుత్వ భూముల రక్షణ కోసం ఏర్పాటు చేసిన 'ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్' అధికారులు పదే పదే ఫిర్యాదులు అందినప్పటికీ, నిష్క్రియాపరంగా ఉండిపోవడం ఆ సెల్‌లో పనిచేసే అధికారులే ఈ అక్రమాలకు కొమ్ముకాస్తున్నారనే అనుమానాలను బలపరుస్తోంది. ప్రజా ఆస్తికి బదులు, ప్రైవేటు సంస్థల నుండి వచ్చే ముడుపులకే వీరు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### కూల్చండి.. లేదంటే అవినీతికి రుజువు!

కబ్జాకు గురైన 38 గుంటల ప్రభుత్వ భూమిపై ప్రైవేటు సంస్థ నిస్సిగ్గుగా నిర్మాణాలు చేపడుతున్నా, వాటిని నిలిపివేయకుండా ఉత్తర ప్రత్యుత్తరాలతో కాలయాపన చేయడం, ముడుపుల ద్వారా నిర్మాణ సంస్థకు సమయం కొనుక్కునే అవకాశం కల్పించడమేనని స్పష్టమవుతోంది. కబ్జా విషయం తెలిసి కూడా, ఆ నిర్మాణంపై కూల్చివేత ఆదేశాలు ఇవ్వకుండా కేవలం 'లెటర్ గేమ్'తో సరిపెట్టడం ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి రెవెన్యూ యంత్రాంగం పరోక్షంగా సహకారం అందిస్తోందనడానికి పరాకాష్ట.

సామాజిక కార్యకర్త పట్నం బాబా గౌడ్ డిమాండ్ చేసినట్లుగా, తక్షణమే అక్రమ నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన కూల్చివేయాలి. లేని పక్షంలో, కోట్ల విలువైన ప్రజా ఆస్తిని కాపాడటంలో విఫలమైన ప్రస్తుత మరియు గత కలెక్టర్, ఆర్డీఓ, తహసిల్దార్ మరియు సర్వే అధికారులందరిపైనా అవినీతి నిరోధక చట్టం కింద విచారణ జరపాలి. ప్రజాధనం, ప్రజా ఆస్తుల రక్షణ పట్ల మేడ్చల్ జిల్లా యంత్రాంగం చూపుతున్న నిర్లక్ష్యం, అవినీతికి పరాకాష్టగా నిలుస్తోంది. అక్రమార్కుల జేబులు నింపడానికే ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారా? అనే ప్రశ్న ఇప్పుడు జిల్లా ప్రజల నుండి కలెక్టర్‌ను వేధిస్తోంది. జిల్లా కలెక్టర్ ఈ తీవ్ర ఆరోపణలు, డిమాండ్లపై ఎలా స్పందిస్తారు? నిజంగానే అక్రమ నిర్మాణంపై కూల్చివేత చర్యలు ఉంటాయా? లేక ముడుపులు తీసుకున్న అధికారులను రక్షించే ప్రయత్నం జరుగుతుందా? అనే అంశాలపై 'ప్రజా ప్రశ్న' నిశితంగా పరిశీలిస్తుంది.

# 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యంగా తెలంగాణ

## - తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పై ఉన్నతస్థాయి సమీక్ష



**హైదరాబాద్**(ప్రశ్న న్యూస్) డిసెంబర్ 8,9 తేదీల్లో ఫోర్త్ సిటీ వేదికగా నిర్వహించబోతున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2025' సదస్సులో భాగంగా ఆవిష్కరించబోతున్న 'తెలంగాణ రైజింగ్ -2047' విజన్ డాక్యుమెంట్ పై పలు శాఖల అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యాన్ని సాధించడానికి ఈ విజన్ డాక్యుమెంట్ రోడ్ మ్యాప్ గా ఉండబోతోందని స్పష్టం చేశారు. తెలంగాణ కోర్ అర్బన్, అర్బన్, రూరల్ ఏరియాల్లో రాబోయే పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, వ్యవసాయ అభివృద్ధి, విద్య, వైద్యం, పేదల సంక్షేమం, విద్యుత్, సాగునీరు, గ్రామీణాభివృద్ధి.. తదితర రంగాల విజన్ డాక్యుమెంట్స్ రూపకల్పనలో పాలసీ పెరాలసిస్ లేకుండా 2లో..

# ప్రపంచానికే ఆదర్శం మన యువత

## - వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-%×%'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ 2లో..

# అమరావతి రైతులతో చంద్రబాబు సమావేశం

## - కీలక సమస్యలపై చర్చ, 6 నెలల్లో పరిష్కారానికి హామీ

- అమరావతి రైతుల సమస్యలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం ఆదేశం
- పరిష్కారం కాని అంశాలను కేబినెట్ ముందుకు తేవాలని స్పష్టీకరణ
- రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు
- అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న సీఎం




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం అమరావతి రాజధాని భూములు ఇచ్చిన రైతులతో కీలక సమావేశం నిర్వహించారు. రాజధాని కోసం తమ భూములు ఇచ్చిన రైతుల సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ప్లాట్ల కేటాయింపు, జరీబు భూములు, ఎసైన్డ్ ల్యాండ్స్ విషయాలు ప్రధానంగా సమస్యలు ఉన్నాయి. అలాగే, రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్ల నిర్మాణం, టీడీఆర్ బాండ్లు వంటి అంశాలపైనా చర్చలు జరిపారు. ఈ సమావేశానికి ముందుగా ఏర్పాటు చేసిన కమిటీని 6 నెలల్లో అన్ని సమస్యలు పరిష్కరించేలా చేయాలని సీఎం ఆదేశించారు.దఇప్పటికే రైతులకు ప్లాట్ల రిజిస్ట్రేషన్, కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఆలస్యాల వల్ల రైతుల ఆందోళనలు తగ్గించేందుకు స్పెషల్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ 6 నెలల్లో అన్ని పెండింగ్ ఇష్యూలు పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని హామీ ఇచ్చారు. రైతులు ప్రధానంగా కొన్ని సమస్యలను ప్రస్తావిస్తున్నారు. గ్రామ కంఠాల సమస్య ప్రభుత్వం, అధికారులు దృష్టి పెడితే పది పదిహేను రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించవచ్చు. కానీ కూటమి 2లో..

# తెలంగాణ పోలీసులపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

2లో..

## - సిగాచీ పరిశ్రమ పేలుడుపై సీజే ప్రశ్నల వర్షం



# హాజరు కాకపోతే అరెస్ట్ వారెంట్

## - హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టు హెచ్చరిక




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ హైకోర్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన ఆరోపణలపై కంటెంప్ట్ పిటిషన్ విచారణలో, జస్టిస్ బి. 2లో..

# ప్రజల్లో చర్చ పెట్టకుండా కీలక నిర్ణయాలు

**- అందుకే స్కామ్‌ల ఆరోపణలు**

**- తెలంగాణ సర్కార్ ఇరుక్కుపోతోందా.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ రాజకీయగా కలకలం రేపుతోంది. బీఆర్ఎస్, బీజేపీ నేతలు దీన్ని 5 లక్షల కోట్ల స్కాంగా ఆరోపిస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల 9,292 ఎకరాల ఇండస్ట్రియల్ భూములను మల్టీ-యూజ్ జోన్లుగా మార్చడం, సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ రేట్లలో కేవలం 30 నుంచి 0 శాతం చెల్లింపుతో రెగ్యులరైజేషన్ అనుమతించడం ఈ పాలసీలో కీలకం.

### సున్నితమైన అంశం.. కేబినెట్‌లో పెద్దగా ప్రచారం లేకుండా ఆమోదం

హిల్ట్‌పీ అంటే హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ. ఇటీవల మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఓఆర్ఆర్ లోపల బలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, ఆజమాబాద్ వంటి ప్రాంతాల్లో 22 ఇండస్ట్రియల్ ఎస్టేట్లు, పార్కుల్లో 9,292 ఎకరాల భూములను మల్టీ-యూజ్ జోన్లుగా అంటే రెసిడెన్షియల్, కమర్షియల్, మిక్స్‌-యూజ్ మార్చడానికి అనుమతించే పాలసీ. పాత ఇండస్ట్రియల్ క్లస్టర్లను ఆధునీకీకరించి, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి అనుకూలంగా మారుస్తమమని ప్రభుత్వం చెబుతోంది. భూమి యజమానులకు ఫ్రీహోల్డ్ హక్కులు, మల్టీ-యూజ్ అనుమతులు ఇస్తారు. అప్లికేషన్లు 7 రోజుల్లో ప్రాసెస్, 7 రోజుల్లో అప్రూవల్, 45 రోజుల్లో పూర్తి రెగ్యులరైజేషన్ చేస్తారు.

### దశాబ్దాల కిందట కేటాయించిన భూములు

తెలంగాణలో పారిశ్రామిక సంస్థలకు ప్రభుత్వం భూములు 1960ల నుంచి ఇస్తున్నారు. హైదరాబాద్ స్టేట్ సమయంలో పారిశ్రామిక అభివృద్ధికి భూములు సబ్సిడీ రేట్లకు కేటాయించారు. అప్పట్లో పెట్టిన షరతు ప్రకారం వాటిని పారిశ్రామిక వినియోగానికి మాత్రమే ఉపయోగించాలి. 2 బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి భూములు 'ఫ్రీహోల్డ్' హక్కులతో మార్చారు. కానీ మల్టీ-యూజ్ కన్వర్షన్‌లకు కఠిన నిబంధనలు విధించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్కువ ధరకు.. మల్టీ యూజ్ కు అనుమతులు ఇవ్వాలని నిర్ణియంచారు. ఇండస్ట్రియల్ భూముల్లో టాక్సిక్ పొల్యూషన్ ఉందని అందుకే మా పాలసీలో ఇన్‌ఫ్రా, గ్రీన్ స్పేస్‌లు బిల్డ్ చేస్తాం అని ప్రభుత్వం చెబుతోంది. హిల్ట్‌పీ అమలు అయితే, రాష్ట్రానికి పన్నెండు వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

### స్కాం అని ఆరోపిస్తున్న బీఆర్ఎస్, బీజేపీ

అయితే ఈ భూములను మార్కెట్ రేటులో ముప్పై శాతం మొత్తానికే ఇవ్వడం స్కాం అని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇలా తక్కువ ధరకే రిజిస్ట్రేషన్ చేయడం వల్ల 5 నుంచి 6 లక్షల కోట్ల నష్టం స్తుందని చెబుతున్నారు. రాజకీయంగా కాంగ్రెస్‌కు సవాలుగా మారింది. పంచాయతీ ఎన్నికల ముందు వివాదం తీవ్రమవుతోంది. ఫ్రీహోల్డ్ పేరుతో బీఆర్ఎస్ జీవోలుఇచ్చిందని మంత్రి శ్రీధర్ బాబు వాటిని బయట పెట్టారు.

### ప్రజల్లో చర్చ పెట్టిన తర్వాతే నిర్ణయం తీసుకుంటే సమస్య ఉండదు !

ప్రభుత్వాలు నిజంగా కీలక నిర్ణయాలు తీసుకునేటప్పుడు వాటి గురించి ప్రజలేమనుకుంటున్నారన్నదానిపై చర్చ పెడతారు. ప్రజల మద్దతు లభిస్తుందనుకుంటే ధైర్యంగా ముందడుగు వేస్తారు.

కానీ ప్రభుత్వం వివాదాస్పదం అవుతుందని తెలిసి కూడా విపక్ష పార్టీలు బయట పెట్టే వరకూ ప్రజలకు తెలియకుండా సీక్రెసీ మెయిన్ టెయిన్ చేస్తోంది. ఫలితంగానే ప్రభుత్వానికి చిక్కులు వస్తున్నాయి. ఫలితంగా సమర్థించుకోలేకపోతోంది. స్కాం జరుగుతుందేమో అని సామాన్య ప్రజలు భావించేలా చేస్తోంది.

# ఉచితాలు ఇవ్వమని ఎవరు అడిగారు

**- వెంకయ్య నాయుడు సంచలన కామెంట్స్**

**- విద్య, వైద్యం తప్ప మిగతావి ఉచితంగా ఇవ్వొద్దని వ్యాఖ్య**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్న విషయం తెలిసిందే. మొదట ఈ పథకాన్ని కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అనంతరం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఉచిత బస్సు హామీ ఇచ్చి గెలిచిన తర్వాత అమలు చేస్తోంది. ఇక తెలంగాణ దారిలోనేఆంధ్రప్రదేశ్ కూడా ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తోంది. దీంతో పాటు రెండు తెలుగు రాష్ట్రాలు పలు ఉచిత పథకాలను అందిస్తున్నాయి. అయితే ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఈ ఉచితాలపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉచితాలు ఉవ్వమని ఎవరు అడిగారని ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఇస్తున్న ఉచిత పథకాలను ఉద్దేశించి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఉచిత బస్సు ఇవ్వండి, అందులో తాము తిరుగుతామని మహిళలు అడిగారా? అని ప్రశ్నించారు. మరి ప్రభుత్వాలు ఎందుకు ఉచిత పథకాలు తీసుకువస్తున్నాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సంపద సృష్టించే మార్గం చూడాలి కానీ ఇలా అప్పులు తెచ్చి ఉచితాలు ఇవ్వడం సరికాదన్నారు. గురువారం (నవంబర్ 27) గుంటూరు తెనాలిలో నిర్వహించిన సేవా జ్యోతి పురస్కార ప్రదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్య నాయుడు ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.సేవా జ్యోతి పురస్కార ప్రదానం సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. ప్రభుత్వం ఏది కూడా ఉచితంగా ఇవ్వకూడదనేది తన అభిప్రాయమని చెప్పారు. అయితే ఇలా ప్రజలకు ఉచితాలు ఇస్తే తనకేమీ నష్టం కాదని చెప్పారు. కానీ ఉదయం ఉచిత పథకాలు ఇచ్చి సాయంత్రం మద్యం రూపంలో ప్రభుత్వాలు మళ్లీ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాయన్నారు. అయితే ఇది నవ్వులాట కాదని భయంకరమైన నిజం అన్నారు. పేద ప్రజలకు విద్యా, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలని వెంకయ్య నాయుడు చెప్పారు. మిగతావి ఏవీ కూడా ఉచితంగా ఉవ్వకూడదన్నారు. ఉచిత పథకాలు ఏమాత్రం మంచివి కాదని తెలిపారు. ఈ విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆలోచించాలని సూచించారు.గత నెలలో కూడా వెంకయ్య నాయుడు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ఉచిత పథకాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతాయని అప్పుల ఊబిలోకి నెట్టేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉచితపథకాలపై కాకుండా విద్య, వైద్యంపై దృష్టి సారించాలని చెప్పారు. అంతేకాకుండా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించకూడదు అని చెప్పారు. పార్టీ మారితే పదవులకు రాజీనామా చేయాలని వెంకయ్య నాయుడు డిమాండ్ చేశారు.

## 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యంగా తెలంగాణ

చూడాలని ఈ మేరకు అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రైజింగ్- 2047 పాలసీ డాక్యుమెంట్ పై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. పాలసీ డాక్యుమెంట్ పై అధికారులకు పలు సూచనలు చేశారు. తెలంగాణ అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులను సీఎం రేవంత్ సూచించారు. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీ డాక్యుమెంట్ లో కనిపించాలని ఆదేశించారు. "రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేసుకోవాలి. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి, పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ గా మూడు రీజియన్లను విభజించుకోవాలి. ఈ మూడు రీజియన్లలో ఎక్కడెక్కడ ఎలాంటి అభివృద్ధి ఉండాలో డాక్యుమెంట్ లో పొందుపరచాలి. హెల్త్, ఎడ్యుకేషన్, టెక్నాలజీ, జీసీసీలు, ఫార్మా, అగ్రికల్చర్ తో పాటు వివిధ రంగాల్లో ఎక్కడెక్కడ ఏయే రంగం అభివృద్ధి ఉండాలో ప్రణాళిక రూపొందించాలి" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

"ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రోడ్, పోర్ట్, కనెక్టివిటీ ముఖ్యమైనవి. సంక్షేమం, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, ఎనర్జీ డిపార్ట్మెంట్ ఇలా ప్రతీ రంగానికి సంబంధించి పాలసీ డాక్యుమెంట్ లో స్పష్టత ఉండాలి. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలి. తెలంగాణ రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ ఉండదని చాటి చెప్పేలా తెలంగాణ రైజింగ్ పాలసీ డాక్యుమెంట్ ఉండాలి. కొత్తగా ఏర్పాటయ్యే ఎయిర్ పోర్టులలో ప్రయాణీకులతో పాటు కార్గో సర్వీసెస్ కూడా అందుబాటులో ఉంచేలా ప్రణాళికలు సిద్ధం చేయండి. వాస్తవిక దృక్పథం కనిపించేలా డిజైన్లు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి" అని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక సూచనలు చేశారు.

# శ్రీవారి సేవకులుగా వైద్య నిపుణులు

**- టీటీడీపై సీఎం చంద్రబాబు సమీక్ష**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రపంచం నలుచెరగులా తిరుమల శ్రీవారి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా కార్యక్రమాలు చేపట్టాలని, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్యాత్మికత, అన్నదానం, విద్య, వైద్యానికి చిరునామాగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గురువారం సచివాలయంలో దేవాదాయశాఖ, టీటీడీపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తిరుమల ఆలయంలో పాటిస్తున్న అత్యుత్తమ విధానాలను రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రసాదాల తయారీ, క్యూలైన్ల నిర్వహణ వంటి అంశాల్లో తిరుమల ప్రమాణాలను అనుసరించాలని సూచించారు. ప్రసాదాల తయారీకి సేంద్రియ ఉత్పత్తులను మాత్రమే వినియోగించాలని, భక్తుల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను వాడుకోవాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యం కావాలని, టీటీడీ భక్తుల పోర్టల్‌ను ఆర్టీజీఎస్‌తో అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు.

### టీటీడీ ఆసుపత్రులు ఆదర్శంగా నిలవాలి

తిరుపతిలోని స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రులను అనుసంధానం చేసి, వాటిని ఒక మోడల్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పుట్టపర్తి శ్రీ సత్యసాయి ఆస్పత్రుల తరహాలో అత్యుత్తమ నిర్వహణ ప్రమాణాలతో వీటిని తీర్చిదిద్దాలని సూచించారు. దేశంలోని ప్రముఖ వైద్య నిపుణులను 'శ్రీవారి సేవకులు'గా ఆహ్వానించి, వారి సేవలను ఈ ఆసుపత్రుల ద్వారా భక్తులకు, ప్రజలకు అందించేలా అవకాశం కల్పించాలన్నారు. మందులను నేరుగా తయారీదారుల నుంచే కొనుగోలు చేయాలని, అత్యవసర సమయాల్లో క్యూలైన్లలోని భక్తులను తక్షణమే ఆసుపత్రులకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమలలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. భక్తులకు సులభంగా సమాచారం అందించేందుకు అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ పరిధిలోకి తీసుకురావాలని ఆదేశించారు.

### వైకుంఠ ఏకాదశికి పటిష్ట ఏర్పాట్లు

రాబోయే వైకుంఠ ఏకాదశికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సీఎం టీటీడీ అధికారులను ఆదేశించారు. భక్తులు అన్ని భాషల్లోనూ దర్శనానికి రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యం కల్పించాలని, వీలైనంత ఎక్కువ మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. టీటీడీ ఆధ్వర్యంలోని అన్ని దేవాలయాల్లో నిత్యాన్నదానం జరిగేలా చూడాలన్నారు. తిరుమల కొండలపై జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, దివ్య ఔషధవనం ఏర్పాటుతో పాటు వివిధ రకాల పుష్పజాతుల మొక్కలను నాటాలని పేర్కొన్నారు.

### ఆలయాల నిర్మాణం, జీర్ణోద్ధరణపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా నిర్మించ తలపెట్టిన 5,000 దేవాలయాల డిజైన్లను మార్చి, వాటిలో ఆధ్యాత్మికత, ప్రశాంతత ఉట్టిపడేలా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ నిర్మాణాలను టీటీడీ పాలకమండలి సభ్యులతో కూడిన కమిటీ పర్యవేక్షించాలని సూచించారు. కొత్త ఆలయాలతో పాటు రాష్ట్రంలోని పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రస్తుతం దేశంలోని వివిధ ప్రాంతాల్లో టీటీడీ ఆలయాల నిర్మాణం జరుగుతోందని అధికారులు సీఎంకు వివరించారు. అసోంలో టీటీడీ ఆలయ నిర్మాణానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి 10 ఎకరాలు కేటాయించారని తెలుపగా, మరింత స్థలం కోసం తాను స్వయంగా మాట్లాడతానని సీఎం బదులిచ్చారు. దేశ, విదేశాల్లో నిర్మించే ప్రతి ఆలయం తిరుమల ప్రధాన ఆలయంతో అనుసంధానమై ఉండాలన్నారు.శ్రీవారి ఆస్తులు, ధనానికి పూర్తి జవాబుదారీతనం ఉండాలని, ఎక్కడా దుర్వినియోగానికి తావివ్వకుండా పారదర్శకంగా వ్యవహరించాలని గట్టిగా సూచించారు. ఒంటిమిట్ట రామాలయానికి భక్తుల సంఖ్య పెరిగేలా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. సామాన్య భక్తులకు దర్శన సమయం తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం నిమిషానికి 8 మంది దర్శనం చేసుకుంటున్నారని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దర్శన టికెట్, కాటేజీ బుకింగ్‌ను ఒకేసారి అందించడం ద్వారా దళారుల బెడదను అరికట్టామన్నారు.

లడ్డూ నాణ్యత పెంచడంతో పాటు అన్నప్రసాదంలో వడ కూడా అందిస్తున్నామని, వంటశాలను ఆటోమేషన్ చేసి రోజుకు 2.75 లక్షల మందికి అన్నప్రసాదం అందించేలా ప్రణాళిక చేస్తున్నామని వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వెంకయ్య చౌదరి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసులపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**- సిగాచీ పరిశ్రమ పేలుడుపై సీజే ప్రశ్నల వర్షం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పాశమైలారం సిగాచీ పరిశ్రమలో జూన్ 30న చోటు చేసుకున్న ప్రమాదంలో 54 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. తెలంగాణలో జరిగిన అతిపెద్ద అగ్ని ప్రమాదాల్లో ఇది ఒకటిగా నిలిచింది. ఈ ప్రమాదం జరిగి 5 నెలలు కావొస్తున్నా ఇప్పటికీ బాధ్యులు ఎవరో గుర్తించలేదు. ఈ క్రమంలో పోలీసుల దర్యాప్తు తీరుపై తెలంగాణ హైకోర్టు గురువారం (నవంబర్ 27) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ప్రమాదం సాధారణ ఘటన కాదని 54 మంది కార్మికులు చనిపోయారని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారు. ఈ ప్రమాదంపై ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని చెప్పడం ఏంటి? అని ప్రశ్నించారు. దర్యాప్తుపై ఏఏజీ నివేదిక దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసింది. సిగాచీ పరిశ్రమ పేలుడు ఘటనపై దర్యాప్తు నత్తనడకన నడుస్తోంది. ఇలా ఎందుకు అవుతోంది అని సీజే ప్రశ్నించారు. "సిగాచీ పేలుడు ఘటనపై ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని చెప్పడం ఏమిటి? ఈ ప్రమాదంపై 237 మంది సాక్షులను విచారించినా దర్యాప్తులో పురోగతి లేదా? ఈ దుర్ఘటనకు కారణమైన వారిని ఇప్పటివరకు మీరు గుర్తించలేదా? ప్రమాదంపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసి ఉండొచ్చు కదా? ఇంత పెద్ద ఘటన జరిగితే దర్యాప్తు అధికారిగా ఒక డీఎస్పీని నియమిస్తారా?" అంటూ ప్రశ్నలు సంధించారు. సిగాచీ పేలుడుపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. సిగాచీ పేలుడు తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సీఎస్ఐఆర్-ఐఐసీటీ, నాగ్‌పుర్ ఫోరెన్సిక్ ఫైర్ సైబర్ ఇన్వెస్టిగేటర్స్ సాంకేతిక నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసింది. ఇటీవల ఈ కమిటీ ప్రభుత్వానికి తుది నివేదిక సమర్పించింది. అందులో, యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని పేర్కొంది. పరిశ్రమ యాజమాన్యం కార్మికుల భద్రతను గాలికి వదిలేయడంతోనే భారీ ప్రాణనష్టం జరిగిందని చెప్పింది. ప్రమాదం జరిగిన ప్యాకేజింగ్ ప్రాంతంలో మండే స్వభావమున్న 17 టన్నుల మైక్రోక్రిస్టలైన్ సెల్యులోజ్ ఉందని తెలిపింది. దాని కారణంగా 900- 1000 డిగ్రీల ఉష్ణోగ్రత వెలువడిందని చెప్పింది. సీలింగ్ మిషన్ పక్కనే 750 చదరపు అడుగుల విస్తీర్ణంలోనే 26 మృతదేహాలు పడి ఉన్నాయని తెలిపింది. నిర్వహణను సిగాచీ పరిశ్రమ సరిగా పట్టించుకోలేదని పేర్కొంది. పరిశ్రమలో అగ్నిప్రమాద వ్యవస్థను కూడా సరిగా ఏర్పాటు చేయలేదని తెలిపింది.

# హాజరు కాకపోతే అరెస్ట్ వారెంట్

విజయసేన్ రెడ్డి గురువారం కీల వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ 5లోపు ప్రత్యక్షంగా హాజరు కాకపోతే నాన్-బెయిలబుల్ వారెంట్ (ఎన్బీడబ్ల్యూ) జారీ చేస్తామని స్పష్టం చేశారు. బతుకమ్మకుంట, హైదరాబాద్‌లోని బాగ్ అంబర్‌పేట్ ప్రాంతంలో 16.13 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చారిత్రక చెరువు. 1962లో 14 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉన్న ఈ చెరువు, అనధికార ఆక్రమణలతో 5.15 ఎకరాలకు మాత్రమే పరిమితమయింది. మాజీ కాంగ్రెస్ ఎంపీ వి. హనుమంతరావు ఫిర్యాదుపై హైడ్రా 2024 నవంబర్ 13న చెరువు పరిశీలించి, పునరుద్ధరణ పనులు ప్రారంభించింది. కానీ, బీఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్ రెడ్డి ఈ భూమి తన ప్రైవేట్ ప్రాపర్టీ అని క్లెయిమ్ చేసి, హైకోర్టును ఆశ్రయించారు. 2025 ఫిబ్రవరిలో హైకోర్టు స్టేటస్ కో ఆర్డర్ జారీ చేసింది. మార్చిలో హైడ్రా రివ్యూ పిటిషన్ డిస్మిస్ అయింది. మేలో స్టేటస్ కో మెయింటైన్ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. అయితే పనులు చేయడంతో రంగనాథ్, రంగారెడ్డి కలెక్టర్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్‌లకు కోర్టు ధిక్కరణ నోటీసులు ఇచ్చింది. ఆగస్టులో మరో కేసులోనూ నోటీసులు జారీ అయ్యాయి. సెప్టెంబర్‌లో హైకోర్టు రంగనాథ్‌ను కోర్టులో హాజరు కావాలని సమన్స్ జారీ చేసింది. జనవరి 2025లో సిటీ సివిల్ కోర్టు హైడ్రాకు అనుకూలంగా తీర్పు ఇచ్చి, భూమిని చెరువుగా ధృవీకరించింది. రెవెన్యూ రికార్డులు, సర్వే ఆఫ్ ఇండియా మ్యాపులు, సాటిలైట్ ఇమేజెస్ ఆధారంగా ఈ తీర్పు ఇచ్చింది. అయినప్పటికీ, హైడ్రా పనులు కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తున్నాయని సుధాకర్ రెడ్డి కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. నవంబర్ 27న జరిగిన విచారణలో, జస్టిస్ విజయసేన్ రెడ్డి హైడ్రాపై 'రిపీటెడ్ మిస్యూజ్ ఆఫ్ అథారిటీ' అని వ్యాఖ్యానించారు. కోర్టు జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, మున్సిపాలిటీలు, వాటర్ బోర్డు, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌ల పనులు హైడ్రా చేయాలా? అని ప్రశ్నించింది. సుప్రీం కోర్టు మార్గదర్శకాలు డిమాలిషన్‌కు ముందు నోటీసు, హియరింగ్ వంటివి పాటించకపోవడం, స్టేటస్ కో ఉల్లంఘనలు, పట్టా భూములపై బలప్రయోగం వంటి వాటిని న్యాయమూర్తి ప్రశ్నించారు. అథారిటీ ప్రజలకు మంచి చేయడానికి ఇచ్చారు కానీ పవర్ చూపడానికి కాదు. మీరు పవర్ చూపాలనుకుంటే, కోర్టుకు సూపీరియర్ పవర్ ఉంది. కోర్టులను ప్రొవోక్ చేయకండి అని హెచ్చరించారు. రోజువారీ ధిక్కరణ పిటిషన్లు వస్తున్నాయన్నారు. కోర్టు తన ఆర్డర్ల విలువ తెలుసు. ఉల్లంఘించితే, కోర్టు ఎలా రియాక్ట్ అవ్వాలో కూడా తెలుసు అని మండిపడ్డారు. డిసెంబర్ 5కు వాయిదా వేసి, ఆ తేదీలోపు రంగనాథ్ ప్రత్యక్షంగా హాజరు కావాలని, కౌంటర్లు ఫైల్ చేయాలని ఆదేశించింది. హాజరు కాకపోతే ఎన్బీడబ్ల్యూ జారీ అవుతుందని స్పష్టం చేశారు.

# అమరావతి రైతులతో చంద్రబాబు సమావేశం

వచ్చి ఏడాదిన్నర గడిచినా ఇప్పటికి సమస్య అలాగే ఉందని రైతులు అంటున్నారు. సీఆర్డీఏ అధికారులు మహిళలు, చిన్నకారు రైతులను కించపరుస్తున్నారని చెబుతున్నారు. భూములు ఇచ్చి ఉద్యమాలు చేసిన తమతో వారి వ్యవహార శైలి ఏమాత్రం బాగుండడం లేదని అంటున్నారు. అమరావతికి 29 గ్రామాల ప్రజలు భూములు ఇవ్వగా ఆయా గ్రామాల్లో ఇంకా కొన్ని పొలాల భూ సమీకరణ జరగాల్సి ఉంది.

భూములు ఇచ్చిన రైతులకు ఇంకా రిటర్నబుల్ ఫ్లాట్స్ ఇచ్చే విషయంలో పనులు నత్త నడకన సాగుతున్నాయి. అంతేకాకుండా ఇంకా భూములు ఇవ్వని 1250 ఎకరాల్లో రోడ్లు వేయడం కోసం నోటిఫికేషన్ ఇచ్చారు. దానితో అక్కడ రైతులు కూడా ఆందోళన చేస్తున్నారు. 2019-24 మధ్య కాలంలో జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు రాజధానుల బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసిన అమరావతి రైతుల జేఏసీ నాయకులపై నమోదు చేసిన కేసులు ఇప్పటికే అలాగే ఉన్నాయి. వీలైనంత త్వరగా తొలగించాలని రైతులు ఆందోళన చేస్తున్నారు

. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచిపోయినా ఎన్నికల్లో ఇచ్చిన ఆ హామీ అలాగే ఉండిపోయింది. ప్రభుత్వం వచ్చిన కొత్తలో మున్సిపల్ మంత్రి నారాయణ కలిసి అమరావతి జేఏసీ 14 సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. అయితే వాటిలో నెరవేరింది మాత్రం కేవలం ఒక్కటే. అది అమరావతిలో ఉన్న అసైండ్ భూములకు సంబంధించి ఇచ్చే నష్ట పరిహారంపై ఇప్పట్లో ఏమి తేల్చలేదని స్పష్టత రైతులకు ఇచ్చేసింది ప్రభుత్వం. మిగిలిన 12 సమస్యలపై ప్రభుత్వం గానీ సిఆర్డిఏ అధికారులు కానీ ఏమి తేల్చకుండా ఉండడం వల్ల రైతులు అసంతృప్తికి గురవుతున్నారు. ఆరు నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం చెబుతోంది.

# ప్రపంచానికే ఆదర్శం మన యువత



ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు.దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి సర్దేశాయి

ఒకవైపు నిరంతర పరిశోధనలు, మరోవైపు సాహిత్య రంగంలో విశేష కృషి, పరిశోధనల ద్వారా పేటెంటు హక్కులు పొందడం, నిరంతర రచనా వ్యాసంగం, అనితర సాధ్యమైన ప్రతిభ ఒక్కరికే సొంతం. అవి సాధించిన వాడు తెలుగు వాడు కావడం గర్వకారణం. ఆయనే అచ్చ తెలుగు వారైన సర్దేశాయి తిరుమల రావు. ఆయన జీవితం పలు ప్రత్యేకతల సమాహారం. 1954లో తైల సాంకేతిక పరిశోధనా సంస్థలో కెమిస్టుగా కెరీర్ ను ప్రారంభించి, 1983 జూలై 31న డైరెక్టర్ గా పదవీ విరమణ చేసేంత వరకూ సర్దేశాయి తిరుమలరావు ఒక్కరోజు కూడా సెలవు తీసుకోక పోవడం గమనార్హం. ఆయన పేరిట తైలసాంకేతిక రంగంలో పదకొండు పేటెంట్లు ఉండడం విశేషం. సంస్థ కేంద్ర ప్రభుత్వం యేటా ఉత్తమ పరిశోధనా సంస్థలకు ఇచ్చే బహుమతులలో ఐదు సార్లు బంగారు పతకాన్ని, పది సార్లు రజత కాంస్య పతకాలను గెలుచుకోవడం సామాన్య మైన విషయమేమీ కాదు. జాతీయ, విదేశీయ పత్రికలలో తైల సాంకేతికత మీద ఐదు వందలకు పైగా పరిశోధనా, సిద్ధాంత వ్యాసాలు వ్రాయడం ఆయనకే సాధ్యమైంది. సర్దేశాయి తిరుమల రావు ( నవంబర్ 28, 1928 – మే 11, 1994) వృత్తిరీత్యా తైల పరిశోధనా శాస్త్రవేత్త. ప్రవృత్తిరీత్యా సాహితీ విమర్శకుడు. ఆజన్మ బ్రహ్మచారి. కర్నూలు జిల్లా జోహారాపురంలో పేద మధ్వబ్రాహ్మణ కుటుంబంలో కృష్ణవేణమ్మ, నరసింగరావు దంపతులకు 1928, నవంబర్ 28న జన్మించాడు. అయన పూర్వీకుడు వెంకన్నపంతులు ఆదోని నవాబు దగ్గర మంత్రిగా పనిచేసి మంత్రాలయంలో రాఘవేంద్ర మఠం స్థాపనకు తోడ్పడిన వాడు. ఆదోని, అనంతపురంలలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో, అనంతపురం దత్తమండల కళాశాల, తరువాతి కాలంలో గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలో చదివాడు. 1954లో రాజస్థాన్ రాష్ట్రం పిలానికి చెందిన బిర్లా ఇన్స్టిట్యూట్‌నుండి ఎం.ఎస్.సి. కెమిస్ట్రీ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. 1954లో తైల సాంకేతిక పరిశోధనా సంస్థలో కెమిస్టుగా కెరీర్ ను ప్రారంభించి, 1983 జూలై 31న డైరెక్టర్ గా పదవీ విరమణ గావించారు. ఇదిలా ఉంటే ఆయన చేసిన సాహిత్య సేవ ఎనలేనిది. ప్రతి రచననూ విమర్శనాత్మక దృష్టితో చూసే వాడు. కన్యాశుల్క నాటక కళ, సాహిత్య తత్త్వము–శివభారత దర్శనము అనే పుస్తకాలను రాశాడు. మాలపల్లి మీద రచన పూర్తి చేయకుండానే ఆయన 11, 1994లో కన్నుమూశాడు. ఆయన విమర్శకు గుర్తింపుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం 1989లో తిక్కవరపు రామిరెడ్డి స్మారక పురస్కారాన్ని ఇచ్చింది. అయన సాహిత్య కృషిని గుర్తించి శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం 1989లో గౌరవ డాక్టరేట్ (డి.లిట్) ప్రదానం చేసింది. విమర్శలు మాత్రమే కాకుండా సృజనాత్మక రచనలు కొన్ని చేశాడు. వాటిలో 'పద్మావతీ చరణచారణ చక్రవర్తి', 'పగచిచ్చు' అనే నాటికలు, 'భూసూక్తము' అనే కథా ఉన్నాయి. అయన విషయ పరిజ్ఞానానికి, విమర్శనాదృష్టికి, అభిరుచికి అద్దం పట్టే కొన్ని చర్చలు ఇలా ఉన్నాయి. అంతేగాక భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ది హిందు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, బ్లిట్జ్,సైన్స్‌టుడే మొదలైన పత్రికలలో సాహిత్య, సాహిత్యేతర అంశాలపై ఎన్నో వ్యాసాలు, ఉత్తరాలు వ్రాశాడు. చర్చలు చేశాడు. అసలు పేరుతో పాటుగా 'తి', 'నిశ్శంకతిమ్మణ్ణ', 'పైథోగొరస్' మొదలైన తొమ్మిది కలంపేర్లతో రచనలు చేశాడు. భారత,రామాయణ,భాగవతముల ఆద్యంతముల ఆంతర్యము/ తిక్కన స్త్రీపర్వములోని ఛందో వైవిధ్యములోని ఆంతర్యము/వేదవ్యాసుడు బ్రాహ్మణేతరుడా?/ కన్యాశుల్కంలో అసభ్యత ఉన్నదా?/ హిమలేహ్యం – శేషేంద్రజాలంబీ మినీకవిత – మాక్సీ వ్యాఖ్యబీ తెలుగు మీద కన్నడ ప్రభావమెంత? మాలపల్లి పై ఈస్టలిన్ ప్రభావం కలదా? లాంటి వ్యాసాలను వివిధ పత్రికలలో ప్రచురించారు. తెలుగు విశ్వవిద్యాలయం రాచపాళెం చంద్రశేఖరరెడ్డి సంపాదకత్వంలో సర్దేశాయి తిరుమలరావు విమర్శ వ్యాసాలను విమర్శ – ప్రతివిమర్శ పేరుతో ప్రకటించింది. 1965 ప్రాంతం నుండి 1994లో కన్నుమూసేంత వరకూ భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ది హిందు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలలో రాసిన వ్యాసాలను, లేఖలను, సాహితీ విమర్శలను సేకరించి జ్ఞానసింధు సర్దేశాయి తిరుమలరావు అనే పుస్తకంగా తీసుకొచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో మామ, అల్లుడి దుర్మరణం

మక్తల్, : రోడ్డు ప్రమాదంలో మామ, అల్లుడు దుర్మరణం పాలైన ఘటన పెబ్బేరు సమీపంలో జాతీయ రహదారిపై కర్నూలు బైపాస్ వద్ద చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన ఎద్దుల రమేశ్ (50), కొల్లాపూర్‌కు చెందిన ప్రవీణ్ (32) వీరిద్దరు మామ అల్లుళ్లు. ఇద్దరు కలిసి సాయంత్రం ద్విచక్రవాహనంపై పెబ్బేరుకు వస్తున్నారు. హైదరాబాద్ నుంచి కర్నూలు వైపు వెళ్తున్న ఓ కారు వేగంగా వచ్చి వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో రమేష్, ప్రవీణ్‌కు కాళ్లు, చేతులతో పాటు తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వనపర్తి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## తాగునీటి కష్టాలు తీరినట్లే

కొల్లాపూర్, : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరులోని మిషన్ భగీరథ పథకం నుంచి మరికొన్ని గ్రామాలకు నీటిని సరఫరా చేసి తాగునీటి కష్టాలను తీర్చనున్నారు. వనపర్తి జిల్లా వాసులకు కూడా ఇక్కడి నుంచే తాగునీటి సరఫరా జరగనుంది. రూ.140 కోట్లతో ప్రత్యేకంగా చేపట్టిన పైపులైన్, పంపుహౌస్, పంపుల ఏర్పాటు పనులు పూర్తి కావడంతో అనుకున్న లక్ష్యం మేర తాగునీటి సరఫరాకు మిషన్ భగీరథ పథకం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## అక్రమ నిర్మాణం కూల్చివేతకు యత్నం

అచ్చంపేట, : అయిజ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూల్చేందుకు పుర అధికారులు, పోలీసులు వెళ్లగా వాగ్వాదం చోటుచేసుకుంది. అయిజకు చెందిన కృష్ణకుమార్ చేపడుతున్న నిర్మాణం కూల్చేందుకు పుర అధికారులు ముందస్తుగా నోటీసులు జారీ చేశారు. స్పందించకపోవడంతో అధికారులు స్థలానికి చేరుకునేలోగా కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని వాగ్వాదానికి దిగారు. పురపాలిక అనుమతి లేకుండా నిర్మాణం చేస్తున్నారని, సంబంధిత ధ్రువపత్రాలు సక్రమంగా లేవని అధికారులు పేర్కొన్నారు. నిర్మాణాన్ని కూలిస్తే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంటామని కుటుంబ సభ్యులు బెదిరించడంతో కొంత గందరగోళం నెలకొంది.

## హైదరాబాద్‌లో నకిలీ ఐఏఎస్ హల్‌చల్

నాంపల్లి, : హైదరాబాద్‌లో నకిలీ ఐఏఎస్, ఐపీఎస్, ఎన్ఐఏ అధికారిగా చెప్పుకుంటూ బడాబాబుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న ఏపీకి చెందిన బత్తిని శశికాంత్ (39) అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. షేక్‌పేటలోని అపార్ట్‌మెంట్‌లో ఉంటూ, తమిళనాడుకు చెందిన ఇద్దరు విశ్రాంత సీఆర్పీఎఫ్ జవాన్లను గన్‌మెన్‌లుగా పెట్టుకొని, వాకీటాకీలు, సైరన్ అమర్చిన కారుతో హల్చల్ సృష్టిస్తూ మోసాలకు పాల్పడుతున్నాడు. ఒక జిమ్ ఓనర్ వద్ద భూమి అలైన్‌మెంట్ పేరుతో రూ.10.50 లక్షలు, మరో జిమ్ వెళ్ళే వ్యక్తి వద్ద రూ.10 లక్షలు వసూలు చేసి తప్పించుకొని తిరుగుతున్నాడు. మోసపోయిన జిమ్ ఓనర్ ఫిర్యాదుతో అతని నకిలీ నాటకం గుట్టురట్టయింది. తాను డిప్యూటీ కమిషనర్ (మైన్స్), స్పెషల్ ఆఫీసర్ అని చెప్పుకుంటూ పలువురు వ్యాపారుల వద్ద భారీగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి.

## డీజీపీ కార్యాలయం వద్ద
# అయ్యప్పస్వాముల ఆందోళన



ఖైరతాబాద్, : అయ్యప్ప మాల వేసుకున్న ఎస్సైకి మెమోలు జారీ చేయడంతో డీజీపీ కార్యాలయాన్ని గురువారం అయ్యప్పస్వాములు ముట్టడించారు. వివరాల్లోకి వెళ్తే.. కాంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌లో ఓ ఎస్సై అయ్యప్ప మాల ధరించారు.

ఎస్సైకు ఉన్నతాధికారులు మెమో జారీ చేశారు. దీంతో మెమోను వెనక్కి తీసుకోవాలని వారంతా డిమాండ్ చేస్తున్నారు. దీంతో పోలీసులకు, అయ్యప్పస్వాములకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా డీజీపీ కార్యాలయం లోపలికి వెళ్లేందుకు యత్నించిన అయ్యప్ప స్వాములను అడ్డుకుని, వారిని అరెస్టు చేశారు.

# బలమున్నోళ్లే బరిలోకి..!

సూర్యాపేట, : పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవాలని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష భారాస నేతలు బలమైన కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు. తమ బలాన్ని కూడా నిరూపించుకుంటామంటూ భాజపా ఆ దిశగానే ముందడుగు వేస్తోంది. మొదటి దశ ఎన్నికకు గురువారం నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుండటంతో గ్రామాల వారీగా బలమున్నోళ్లను బరిలోకి దించాలని ప్రధాన పార్టీలు కసరత్తు చేస్తున్నాయి.

# అంతర్ జిల్లా దొంగల అరెస్టు




కోదాడ, : మద్యం, జల్సాలకు అలవాటు పడి నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను మిర్యాలగూడ రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. పట్టణంలోని తన కార్యాలయంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు కేసు వివరాలు వెల్లడించారు. ఈ నెల 14న మిర్యాలగూడలోని సీతారాంపురంలో ఓ మహిళ మెడలో పుస్తెల తాడు అపహరించిన ఘటనపై విచారణ చేపట్టిన రెండో పట్టణ సీఐ సోమనర్సయ్య.. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలో వాహనాలు తనిఖీ చేస్తున్న సిబ్బందికి.. గత ఘటనలోని వేషధారణతోనే అనుమానాస్పదంగా ఉన్న సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన మందడి వినోద్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా.. నేరం ఒప్పుకున్నాడు.

# నియమావళి అతిక్రమిస్తే చర్యలు



భువనగిరి, : 'గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం. తొలి విడత నామినేషన్ల స్వీకరణకు రంగం సిద్ధం చేశాం. ఎన్నికల నియమావళి పక్కాగా అమలు జరిగేలా నిఘా పెట్టాం. సిబ్బందికి శిక్షణ ఇచ్చాం. క్లస్టర్ల వారీగా నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది. జిల్లాలో 427 గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పక్షాలు, ప్రజలు సహకరించాలని' జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు కోరారు.

## ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధం

తుంగతుర్తి, : షెడ్యూల్ విడుదలతో మంగళవారం నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. మొదటి విడత ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుందని వెల్లడించారు. అందుకు సంబంధించి జిల్లా యంత్రాంగం సర్వం సన్నద్ధంగా ఉందన్నారు. డిసెంబరు 11, 14, 17 తేదీల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పోలింగ్ ఉంటుందన్నారు. అనంతర వెంటనే ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలు వెల్లడించనున్నట్లు చెప్పారు.

## ఆటో కింద పడి చిన్నారి మృతి

కామారెడ్డి, : తల్లి వెంటే ఇంటి బయటకు వెళ్లిన పసి పాప ఆటో టైరు కింద పడి మృతిచెందింది. ఈ ఘటన సాలూర మండలం సాలంపాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఇర్ఫాన్ – అయేషాబేగం దంపతులకు అనయన (13 నెలల వయసు) మూడో సంతానం. ఇర్ఫాన్ మెడికల్ దుకాణంలో పనిచేస్తుండగా.. అయేషాబేగం గృహిణి. బోధన్‌కు చెందిన అబ్దుల్ ఖాదర్ అనే వ్యాపారి ఆటోలో ఉల్లిగడ్డలు అమ్ముకుంటూ వీరి ఇంటి ఎదుటకు వచ్చాడు. కొనుగోలు చేసేందుకు అయేషాబేగం వెళ్లగా.. బాలిక తల్లిని అనుసరించి ఇంటి బయటకు వచ్చింది. బేరం కుదరక తల్లి పక్కకు జరగగా.. ఖాదర్ ఆటోను ముందుకు కదిలించాడు. అయితే మరో పక్కన ఉన్న పాపను గమనించకపోవడంతో ఆటో ముందు టైరు పాప తలపై నుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో చిన్నారి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందింది.

## అనుమానిస్తున్నాడని..
# భర్తను కడతేర్చిన భార్య

ఎల్లారెడ్డి, : తనను నిత్యం అనుమానిస్తూ వేధిస్తున్నాడని కోపం పెంచుకున్న భార్య.. భర్తను హత్య చేసింది. ఈ ఘటన ఎల్లారెడ్డి పట్టణంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎల్లారెడ్డి ఎస్సై మహేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని బాలాజీనగర్ తండాకు చెందిన రత్నవత్ తుక్కారాం(36) పదహారేళ్ల క్రితం మీనాను పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. తుక్కారాం కొంతకాలంగా మీనాపై అనుమానం పెంచుకుని నిత్యం వేధిస్తున్నాడు. ఈ విషయమై పలుమార్లు గొడవలు చోటుచేసుకున్నాయి. పెద్దల సమక్షంలోనూ పంచాయితీ జరిగింది.

# సింగిల్ జడ్జి తీర్పుపై స్టే

బాన్సువాడ, : తెవివిలో 2014 ఏడాదిలో భర్తీ చేసిన ఉద్యోగాల్లో రోస్టర్ విధానం సరిగ్గా పాటించలేదని కొంతమంది హైకోర్టును ఆశ్రయించడంతో దీనిపై చాలా ఏళ్లుగా వివాదం నెలకొంది. ఈ క్రమంలో విశ్వవిద్యాలయంలో 2012 ఏడాది ఇచ్చిన రెండు నియామక నోటిఫికేషన్లను రద్దు చేయాలని గత నెల 31వ తేదీన హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చిన విషయం విదితమే. ఈ తీర్పును సవాల్ చేస్తూ కొంతమంది అధ్యాపకులు డివిజన్ బెంచ్‌కు వెళ్లగా.. ఇరు పక్షాల వాదనల అనంతరం హైకోర్టు స్టే విధించింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్‌కు అవకాశం ఇచ్చింది.

## పిల్లల వస్తువుల్లోనూ కాసుల కక్కుర్తే

జుక్కల్, : ఆట పాటల విద్య నేర్పి, ప్రత్యేక సేవల ద్వారా దివ్యాంగ చిన్నారుల్లో మార్పు తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం భవిత పాఠశాలలను నిర్వహిస్తోంది. కుర్చీలు, బల్లలు, బోర్డులు, ఇతర ఆట పరికరాలను ఆయా కేంద్రాలకు అందిస్తోంది. ఈ నేపథ్యంలో మార్కెట్లో తక్కువ ధరకే లభించే సామగ్రిని ఎక్కువ ధరకు గుత్తేదారులు కోట్ చేస్తున్నా అధికారులు ఏమీపట్టనట్లు చూస్తుండిపోతున్నారు. పూర్తిస్థాయిలో వస్తువులు అందకున్నా.. బిల్లుల చెల్లింపులు మాత్రం చకచకా జరిగిపోతున్నాయి. ఇటీవల సైతం ఇదే వైనం చోటుచేసుకుంది.

## ఒకే కుటుంబానికి మూడు పదవులు

వికారాబాద్,: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ గ్రామంలో ఒకే కుటుంబానికి మూడు పదవులు దక్కనున్నాయి. గ్రామంలో 8 వార్డులు, 494 మంది ఓటర్లున్నారు. మైల్వార్ నుంచి 16 ఏళ్ల కిందట భీమప్ప, వెంకటమ్మ దంపతులు మంతన్ గౌడ్ తండాకు వచ్చి స్థిరపడ్డారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ కుటుంబంలో 6 ఓట్లు ఉన్నాయి. భీమప్ప ఇల్లున్న ప్రాంతం మంతన్ గౌడ్ పరిధిలోకి వస్తుంది. ఇక్కడి సర్పంచి స్థానాన్ని ఎస్టీ జనరల్‌కు కేటాయించారు. దీంతోపాటు 4వ వార్డు ఎస్టీ జనరల్, 6వ వార్డు ఎస్టీ మహిళలకు రిజర్వు అయ్యాయి. గ్రామంలో ఇతర ఎస్టీ కుటుంబాలేమీ లేకపోవడంతో సర్పంచి, రెండు వార్డు సభ్యుల పదవులు భీమప్ప కుటుంబానికే దక్కనున్నాయి.

## మాదాపూర్‌లో డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

జూబ్లీహిల్స్,: మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరిని మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు (Crime News). వారి నుంచి 14 గ్రాముల ఎండీఎంఏ, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరు, గోవా నుంచి వీటిని తీసుకువస్తుండగా పట్టుకున్నారు. కొత్త సంవత్సరం వేడుకలకు డ్రగ్స్ తీసుకువస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులపై గతంలోనూ డ్రగ్స్ కేసులు నమోదైనట్లు సమాచారం.

## పలు దేశీయ విమాన సర్వీసులు రద్దు

రాజేంద్రనగర్, : సాంకేతిక లోపం, ప్రతికూల వాతావరణం కారణంగా ఆరు దేశీయ విమాన సర్వీసుల రాకపోకలు అర్ధాంతరంగా రద్దయ్యాయి. వారణాసి, మధురై, చెన్నై, శిరిడీ నగరాలతోపాటు గోవా నుంచి రావాల్సిన, వెళ్లాల్సిన ఇండిగో విమానాలు, ఆయా ఎయిర్‌పోర్టులలో టేకాఫ్ తీసుకోలేదు. ఇక్కడి నుంచి పట్నా వెళ్లాల్సిన స్పైస్‌జెట్ విమానం కూడా రద్దయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శంషాబాద్ నుంచి ముంబయి, బెంగళూరు, కోల్‌కతాలకు గురువారం రాకపోకలు సాగించాల్సిన ఆరు ఇండిగో విమాన సర్వీసులను రద్దు చేసినట్లు విమానాశ్రయం అధికారులు పేర్కొన్నారు.

## కంటి చూపు కోల్పోయిన డెలివరీబాయ్

కూకట్‌పల్లి,: రోడ్డు ప్రమాదంలో కుడి కంటి చూపు కోల్పోయిన డెలివరీబాయ్‌కి మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్ కమ్ స్మాల్ కాజెస్ కోర్టు రూ.9,86,284 పరిహారం మంజూరు చేస్తూ వెలువరించిన తీర్పు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధ్యులైన గంగా ట్రాన్స్‌వరల్డ్, డ్రైవర్ రంగారావు, శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ బీమా కంపెనీ సంయుక్తంగా ఈ మొత్తం చెల్లించాలని ఆదేశించింది. స్విగ్గీ డెలివరీబాయ్‌గా పనిచేస్తున్న వై. ప్రవీణ్‌కుమార్ నల్లగండ్ల నుంచి గోపన్‌పల్లి వైపు బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న గంగా ట్రాన్స్‌వరల్డ్‌కు చెందిన మినీ బస్ ఢీకొట్టింది. డ్రైవర్ రంగారావు నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగిందని న్యాయస్థానం తేల్చింది. ఘటనలో ప్రవీణ్ తలకు తీవ్ర గాయం, కుడి కంటికి గాయమై చూపు కోల్పోయారు.

## ఆలయ భూముల రక్షణలో
# ఇంత ఉదాసీనతా?

మల్కాజ్‌గిరి, : రాష్ట్రవ్యాప్త ఆలయాల భూముల పరిరక్షణలో దేవాదాయశాఖ ఉదాసీనంగా వ్యవహరించడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలం దేవరయంజాల్ గ్రామంలో శ్రీ సీతారామ స్వామి ఆలయానికి చెందిన 1521.13 ఎకరాలకు చెందిన 1925–26 నుంచి ఈనెల 26దాకా ఉన్న ఒరిజినల్ రికార్డులతో గురువారం హాజరు కావాలని దేవాదాయశాఖ కమిషనర్‌ను ఆదేశించింది. దేవర యంజాల్ భూములపై హక్కులకు సంబంధించి దాఖలైన సుమారు 54 పిటిషన్‌లపై జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ విచారణ చేపట్టారు. ప్రభుత్వ న్యాయవాదులు కాత్రం మురళీధర్‌రెడ్డి, భూక్యా మంగీలాల్ నాయక్‌లు వాదనలు వినిపిస్తూ.. 688 నుంచి 712, 716 సర్వే నంబర్లలో ఆలయానికి చెందిన భూమిని నిషేధిత జాబితాలో చేర్చుతూ సీసీఎల్ఏ 2014లో జారీ చేసిన ప్రొసీడింగ్స్ సబబేనన్నారు.

## అగ్ని ప్రమాద మృతుడు స్థిరాస్తి వ్యాపారి

చాంద్రాయణగుట్ట,: శాలిబండలోని గోమతి ఎలక్ట్రానిక్స్ షో రూంలో ఈ నెల 24న జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తిని ఖిల్వత్ ప్రాంతానికి చెందిన మీర్ సజ్జాద్ అలీగా గుర్తించారు. మొఘల్‌పుర ఇన్‌స్పెక్టర్ శ్రీను వివరాల ప్రకారం.. షో రూం సమీపంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి (57) గాయాలపాలై పడిపోయి ఉండగా పోలీసులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అతడిని పరీక్షించి అప్పటికే అతను మృతి చెందినట్లు చెప్పారు. వివరాలు తెలియకపోవడంతో మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు.

## పోక్సో కేసులో ప్రభుత్వ ఉద్యోగికి పాతికేళ్ల జైలు

అంబర్‌పేట, : పోక్సో కేసులో ప్రభుత్వ ఉద్యోగికి 25 ఏళ్లు జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ నాంపల్లి కోర్టు తీర్పు ఇచ్చింది. ఎస్సై కృష్ణవేణి వివరాల ప్రకారం... తిలక్‌నగర్ ఇందిరానగర్‌లో ఉండే ప్రభుత్వ ఉద్యోగి సర్దార్ త్రిలోక్‌సింగ్ (50) 2024 జూన్‌లో రెండేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో నిందితుడిపై అప్పటి ఏసీపీ వెంకటరమణ పోక్సో కేసు నమోదు చేసి విచారణ జరిపారు. నాంపల్లిలోని అదనపు సెషన్స్ జడ్జి అనిత నిందితుడికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## గుత్తి యువకుని ఆత్మహత్యాయత్నం

గుత్తి, : గుత్తి పట్టణానికి చెందిన అనిల్ అనే యువకుడు విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అతన్ని అపస్మారక స్థితిలో గుర్తించి ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అతన్ని 24 గంటల పాటు అబ్జర్వేషన్లో ఉంచాలని సూచించారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## చిన్నారిని మేనత్త భర్తే చంపేశాడు..!

పుట్టపర్తి, : నంబులపూలకుంట గౌకనపేట అటవీ ప్రాంతంలో నాలుగేళ్ల హర్షవర్ధన్ దారుణ హత్యకు గురయ్యాడు. నిన్న అదృశ్యమైన బాలుడిని మేనత్త భర్త ప్రసాద్ హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. క్యాన్సర్తో బాధపడుతున్న తన కుమారుడి వైద్యానికి బావమరిది గంగాధర్ డబ్బులు ఇవ్వలేదనే కక్షతో ప్రసాద్ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది.

## బంగారుపాళ్యం వద్ద రోడ్డు ప్రమాదం

చిత్తూరు, : బంగారుపాళ్యం మండలంలో రెండు లారీలు ఢీకొన్న ఘటనలో ఉత్తరప్రదేశ్కు చెందిన డ్రైవర్ కృశాల్కు తీవ్ర గాయాలయ్యాయి. పలమనేరు నుంచి చిత్తూరుకు వెళ్లే క్రమంలో మొగిలి ఘాట్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన డ్రైవర్ను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు.

## వృద్ధ దంపతులపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

శ్రీకాళహస్తి, : శ్రీకాళహస్తి మండలంలోని పుల్లారెడ్డి కండ్రికలో వృద్ధ దంపతులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థ వ్యవస్థాపకుడు మధుసూదన్ రెడ్డి తల్లిదండ్రులు జయమ్మ (65), మహదేవ రెడ్డి ( 70)లు శ్రీకాళహస్తి మండలంలోని పుల్లారెడ్డి కండ్రికలో నివాసముంటున్నారు. గురువారం గుర్తు తెలియని వ్యక్తులు వారిపై దాడి చేశారు. ఈ దాడిలో జయమ్మ తీవ్రంగా గాయపడి మృతిచెందారు. మహదేవ రెడ్డిని ఆసుపత్రికి తరలించారు. గ్రామీణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## గుడిపాలలో హైజాకర్ల ముఠా హల్‌చల్

తిరుపతి, : జిల్లా కేంద్రానికి సమీపంలోని గుడిపాలలో హైజాకర్ల ముఠా హల్‌చల్ చేసింది. కొంతకాలంగా ఎర్రచందనం, గుట్కా అక్రమ రవాణా చేసే వాహనాలను అడ్డగించి డబ్బులు వసూలు చేస్తోన్న ఓ గ్యాంగ్.. రెండురోజుల కిందట కారులో కుటుంబంతో కలిసి ప్రయాణిస్తున్న మహిళను ఇబ్బంది పెట్టింది.

ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఎర్రచందనం తరలిస్తోన్న వాహనానికి పైలట్‌గా వస్తోందని భావించి కారును ఆపి ఆమెను వేధించగా ఆమె బంధువులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఏడుగురిని అదుపులోకి తీసుకుని విచారించి వదిలేశారు. పట్టుబడిన ముఠాలో అత్యధికులు వైకాపా కార్యకర్తలని సమాచారం.

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను కలిసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ డా జైపాల్ రెడ్డి



జగిత్యాల(ప్రశ్న న్యూస్) డిప్యూటీ డీఎంహెచ్ఓ గా పదోన్నతి పొందిన డా జైపాల్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన డా. జైపాల్ రెడ్డిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్‌కుమార్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ విధుల్లో రౌడీషీటర్లు

## - రాచకొండ పోలీసుల వినూత్న ప్రయోగం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నేర చరిత్ర ఉన్నవారిలో మార్పు తీసుకువచ్చి, వారిని సమాజ సేవలో భాగస్వాములను చేసేందుకు రాచకొండ పోలీసులు ఓ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. నిరంతరం నిఘా నీడలో ఉండే రౌడీషీటర్లతో ఇప్పుడు ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహిస్తున్నారు. వారిలో సామాజిక బాధ్యతను పెంపొందించి, నేర ప్రవృత్తికి దూరం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం తొలిసారిగా 60 మంది రౌడీషీటర్లు ట్రాఫిక్ విధుల్లో పాల్గొన్నారు. ఉప్పల్, ఎల్బీనగర్, కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఒక్కో చోట 20 మంది చొప్పున వీరిని ఎంపిక చేశారు. వీరు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌ను నియంత్రించడంతో పాటు, వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. గత కొంతకాలంగా ఎలాంటి నేరాలకు పాల్పడకుండా, మంచి ప్రవర్తనతో ఉంటున్న వారిని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగిస్తున్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ, రౌడీషీటర్లలో మార్పు తీసుకురావడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వారు నేరాలకు దూరంగా ఉంటూ మంచి జీవితం గడిపే అవకాశం ఉంటుందని అన్నారు. రానున్న రోజుల్లో మరింత మందిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తామని వివరించారు. ఈ ప్రయోగం ద్వారా నేరస్తులను సంస్కరించి, తిరిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపేలా చేయాలని పోలీసులు ఆశిస్తున్నారు.



## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి నీ మర్యాదపూర్వకంగా కలిసిన బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్( ప్రశ్న న్యూస్) బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, బిఆర్ఎస్ పార్టీ మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు ను తన జన్మదినం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో ముందుంటానని నియోజకవర్గ ప్రజల సమస్యలను తీర్చడంలో ముందుంటానని ఈ సందర్భంగా అన్నారు.

# ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం

- నాణ్యతకు తిలోదకాలు పట్టించుకోని అధికారులు
- ఏఈ సహకారంతోనే నాణ్యత లేని పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు పై ఆరోపణలు
- మొదటి నుంచి పురపాలక సంఘం ఏఈ సురేందర్ నాయక్ డ్యూటీ పై నిర్లక్ష్యం
- కనిపించని క్వాలిటీ కంట్రోల్ అధికారులు
- లక్షల నిధులను మట్టిలో పోశారని స్థానిక ప్రజల విమర్శలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



పైన పటారం... లోన లొటారం... అన్న తరహాలో ఉంది. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో నిర్మిస్తున్న 9వ వార్డులోని డ్రైనేజీల నిర్మాణం పైకి సిమెంట్ తో అందంగా కనిపిస్తున్నా... నాణ్యత లేక నిర్మించిన రెండు రోజుల వ్యవధిలోనే డొల్లతనం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. సుమారు రూ.2 లక్షల నిధులు వెచ్చించి డ్రైనేజ్ నిర్మాణాలు చేపట్టి.. నాసిరకం పనులతో నిధులు మట్టిలో పోస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు కారణం ఏఈ సురేందర్ నాయక్ బాధ్యతారహిత్యం, పర్యవేక్షణ లోపమే అని, కాంట్రాక్టర్లు నిర్మిస్తున్న నాణ్యత లేని పనులకు వత్తాసు పలుకుతున్నారని ప్రజాధనం వృధా చేస్తున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ఓ వైపు నిర్మాణాలు సాగుతున్నా, ఇప్పటికే నిర్మించిన చోట డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపాలు కొట్టొచ్చినట్టు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. దీనికి నిదర్శనమే మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 9వ వార్డు.



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 9వ వార్డులో గత మూడు లేదా నాలుగు రోజుల క్రితం దాదాపు రూ.2 లక్షల వ్యయంతో ఈ నాణ్యత లేని అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టారు. నాణ్యత లోపంతో నిర్మించిన రెండు మూడు రోజులకే ఆ డ్రైనేజీ కాస్త పెచ్చులు పెచ్చులుగా ఊడిపోతుంది. అటు వెళ్లే వాహన చోదకులు, పాదచారులకు ఇబ్బందికరంగా మారింది. పగటి వేళల్లో రోడ్డు మధ్యలో గుంత కనిపిస్తుంది. అదే రాత్రయితే ఆ గుంతలో పడటం కాయమనిపిస్తోంది. ప్రస్తుతం పురపాలక సంఘం పరిధిలో నాసిరకం పనులతో నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. బూడిదలో పోసిన పన్నీరులా నిధులు దుర్వినియోగమవుతున్నాయనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం ఏఈ సురేందర్ నాయక్ పర్యవేక్షణ లోపమే అని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### కమిషనర్ పట్టించుకోకపోవడం వల్లే ఇష్టరీతిగా వ్యవహరిస్తున్న ఏఈ సురేందర్ నాయక్

మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో ఏ కాలనీలలో ఏ పనులు జరిగిన కొంతమంది కాంట్రాక్టర్లకు మాత్రమే టెండర్లు అప్పగించడం, వాళ్ళు ఆడిందే ఆట పాడిందే పాటలాగా ఉంది వ్యవహారం. అస్తవ్యస్తంగా మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో వివిధ రకాల పనులు ఇలాగే కొనసాగుతున్నాయనడంలో అతియోశక్తి లేదు. పట్టణంలోని కొంతమంది గుత్తేదార్లు నాణ్యతలేని పనులను నిర్వహిస్తూ నిధులను సొంత గూటికి మళ్లిస్తున్నారు. ప్రభుత్వ పనులు నిర్వహిస్తున్నప్పుడు అధికారుల పర్యవేక్షణ కరువవడంతో గుత్తేదార్లదే రాజ్యమైంది. చేసిన పనులకు క్యూరింగ్ లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు. పట్టణంలో జరిగే డ్రైనేజ్, ఇతర నిర్మాణాలను పర్యవేక్షించడంలో పురపాలక శాఖ కమిషనర్ పట్టించుకోకపోవడం వల్లే ఇంజనీర్ శాఖ ఏఈ, డీఈలు ఇష్టారీతిన వ్యవరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పనుల్లో కనిపించని నాణ్యత

డ్రైనేజీ పనుల్లో పురోగతి మాట అటుంచితే నాణ్యత విషయంలోనూ కాంట్రాక్టర్లు కక్కుర్తి పడుతున్నారు. పట్టణంలో కాంట్రాక్టర్ల కక్కుర్తి.. అధికారుల అవినీతికి చిహ్నంగా నిలుస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డ్రైనేజ్ నిర్మాణాలతో పాటు ఇతర నిర్మాణ పనులలో నిబంధనలు పాటించడం లేదు. ఒక పక్క ఇసుకతో నిర్మాణ పనులు చేపట్టకుండా కేవలం పూర్తిగా డస్ట్ ఉపయోగించి నిర్మించడంతో మరో పక్క కట్టి మూడు రోజులు కాకుండానే పగుళ్లు, పెచ్చులు పెచ్చులుగా ఊడిపోయి నిర్లక్ష్యపు పనులకు అద్దం పడుతోంది. సర్కారు పనులు జరుగుతున్నప్పుడు క్వాలిటీ కంట్రోల్ శాఖ తనిఖీలు లేవు. ఇంకేముంది.. పది కాలాల పాటు పదిలంగా ఉండాల్సిన డ్రైనేజ్, ఇతర రోడ్ల నిర్మాణాల్లో నాణ్యత డొల్లతనం.. అవినీతిమయం కనిపిస్తుంది.



### మచ్చుకైనా కనిపించని నిబంధనలు..

డ్రైనేజ్, ఇతర పనుల్లో నిబంధనలు పాటించడం లేదు. అయితే ఈ పనుల్లో వాడే కంకర, ఇసుక, సిమెంట్ నాణ్యత లేకపోవడంతో పిండిగా ఉండే కంకర వాడుతున్నట్లు తెలుస్తుంది. కంకర వేసి రోలింగ్ చేసే క్రమంలో వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయడం లేదు. దీనివల్ల బరువైన వాహనాలు ఈ డ్రైనేజ్ లపై వెళ్లడంతో దెబ్బతింటున్నాయి. లేని హెచ్చరిక బోర్డులు కాలనీలో డ్రైనేజ్, సీసీ రోడ్డు పనులు జరుగుతున్న సమయంలో వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులను కాంట్రాక్టర్లు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా నిర్మాణ పనులు చేపట్టే సమయంలో పనులు పూర్తయ్యే వరకు తప్పకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు భారీ షాక్

### - సొంతూరు సైదాపురంలో బీఆర్ఎస్ లోకి చేరిన వంద మంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు



యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్) గ్రామ సర్పంచ్ ఎన్నికల వేళ ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు భారీ షాక్ తగిలింది. ఆయన సొంతూరు సైదాపురం గ్రామంలో ఆయన ప్రధాన అనుచరులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు వంద దళిత సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నుంచి ఆశించి భంగపడిన పూలెపాక లావణ్య శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కుపల్లి సుమలతాశ్రీకాంత్, పూలెపాక నిరీక్షణారని, పూలెపాక మల్లేశ్, వినయ్, మౌనికామురళికృష్ణ, లక్ష్మీ,కోట ప్రవీణ్ తోపాటు మరో వందమంది ఆ పార్టీకి రాజీనామా చేసి బీఅర్ఎస్ పార్టీలో చేరారు. గురువారం పట్టణంలో గొంగిడి నిలయంలో ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి వారికి గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు అమలు పరుచడంతో రేవంత్రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. గడిచిన రెండేళ్ల కాలంలో ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందన్నారు. గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు దొరికే పరిస్థితి నెలకొన్నదని ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. ఆలేరు నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలుపు లాంచనమేనని తెలిపారు. గ్రామ పంచాయతీలపై గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, సైదాపురం గ్రామశాఖ అధ్యక్షుడు నంద సిద్ధయ్య, మాజీ ఎంపీటీసీ బీర్ల మహేశ్, సీనియర్ నాయకులు మానుపాటి కృష్ణ, పూలెపాక అశోక్, గంధమల్ల కుమార్, కొలకొప్పుల శ్రీనివాస్, తోటకూరి మల్లేశ్, ఆహ్మద్, కనుకుల సిద్ధారెడ్డి, గంధమల్ల మధు, పూలెపాక నరహరి, కాట పాండురంగారావు, ఎండీ మాలిక్ మహ్మద్, బీర్ల చంద్రయ్య, పల్లె సురేందర్, రాంపల్లి నాగరాజు, మహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన మారెడ్డి కొండల్ రెడ్డి




యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మైలారుగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన మారెడ్డి కొండల్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.మైలార్ గూడెం గ్రామానికి చెందిన నామినేషన్లు స్వీకరణ కేంద్రం మాసాయిపేట గ్రామపంచాయతీ లో నామినేషన్ దాఖలు చేశారు.గ్రామప్రజలు సర్పంచ్ గా ఓటు వేసి గెల్పించాలని కోరారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాదురి రజిత శ్రీశైలం మాజీ వార్డు సభ్యుడు ఆనంతల శ్రీనివాస్ రెడ్డి,బండి ముత్యాలు,బండి రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు బీఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బండారి లక్ష్మారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాగిడి



ఉప్పల్( ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గంలోని వివిఎన్ఆర్ గార్డెన్స్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం నుండే కాకుండా గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు విచ్చేసి బండారు లక్ష్మారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కార్పొరేటర్లు, నియోజకవర్గం నాయకులు,డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకులు, నియోజకవర్గ ప్రజలు ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## జీపీ ఎలక్షన్ సందేహాలకు టోల్ ఫ్రీ నెంబర్

ఆసిఫాబాద్,: ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారం మరియు సందేహాల నివృత్తి కోసం టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులోకి రానుంది. గురువారం సాయంత్రం నుంచి ఈ సేవలు ప్రారంభమవుతాయి. ప్రజలు తమ సమస్యలను ఈ నంబర్‌కు కాల్ చేసి పరిష్కరించుకోవచ్చు.

## వాంకిడి నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

సిర్పూర్, : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే ఆదేశించారు.

గురువారం వాంకిడి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను శ్రద్ధగా పరిశీలించాలని, నామినేషన్ సమయంలో అభ్యర్థితోపాటు మరో ఇద్దరికి మాత్రమే లోపలికి అనుమతి ఇవ్వాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సూచించారు.

## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన

మంచిర్యాల, : ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ మాట్లాడుతూ, కార్మిక లోకం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం సమంజసం కాదని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, జాతీయ పిలుపుమేరకు గురువారం ఆదిలాబాద్ ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కార్మిక సంఘాలు నిరసన చేపట్టాయి. ఈ నాలుగు లేబర్ కోడ్లతో కార్మిక లోకానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని నేతలు జగన్ సింగ్, దేవేందర్ పేర్కొన్నారు.

## కల్వర్టుల నిధులు కొల్లగొట్టారు!

బెల్లంపల్లి, : బల్దియాలో అభివృద్ధి పనుల పేరిట ప్రజాధనం దుర్వినియోగమవుతోంది.. వార్డుల్లో అంతర్గత రహదారులను కలిపేందుకు నిర్మించిన కల్వర్టుల పనుల్లో అవినీతి చోటుచేసుకుంది. గుత్తేదారులు రెండేళ్లలో నామమాత్రంగా నిర్మించి వదిలేశారు. రాకపోకలు సాగించేందుకు వీలుగా కల్వర్టుకు ఇరువైపులా మొరం పోసి చదును చేయాల్సి ఉన్నా పట్టించుకోలేదు.. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాలనీవాసులకు తిప్పలు తప్పడం లేదు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు హర్షిత్ మృతి

## - మల్లాపూర్‌లో విషాదం

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వం పక్షాన,దాతలు మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి**

**- గురువారం మృతుడు హర్షిత్ అంత్యక్రియలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన ఇల్లందుల సాంబయ్య కుమారుడు హర్షిత్ (19) బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మంచిర్యాల చౌరస్తా వద్ద వ్యాన్ ఢీకొనడంతో హర్షిత్ కు తలకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని అతడిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ హర్షిత్ బుధవారం మృతి చెందగా పోస్ట్ మార్టం అనంతరం గురువారం మధ్యాహ్నం మృతుని భౌతిక కాయం స్వగ్రామమైన మల్లాపూర్ కు చేరుకోగా కుటుంబ సభ్యులు, బంధు, మిత్రుల,పలువురు గ్రామస్తుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించి,కన్నీటి వీడ్కోలు పలికారు.నిరుపేద కుటుంబానికి చెందిన హర్షిత్ మృతితో తండ్రి సాంబయ్యతో పాటు కుటుంబ సభ్యులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ ఘటనపై చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ప్రత్యేక చూపి,ప్రభుత్వం పక్షాన ఆర్థిక సాయం అందించడంతో పాటు, దాతలు ఎవరైనా ముందుకు వచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలని మృతుని తండ్రి సాంబయ్యతో కలిసి పలువురు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. మృతుడు ఇల్లందుల హర్షిత్ అకాల మరణంతో మల్లాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కోకో క్రీడల సంబరానికి సిద్ధం

**44వ తెలంగాణ అండర్ 14 కోకో బాలబాలికల అంతర్ జిల్లాల ఛాంపియన్షిప్**

**ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణ**




పటాన్ చెరు (ప్రశ్న న్యూస్) రాష్ట్ర స్థాయి క్రీడలకు పటాన్చెరు పట్టణం మరోసారి వేదికగా నిలవనుంది. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మాదానం వేదికగా నేటి నుండి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు 44వ తెలంగాణ అండర్ 14 ఖో ఖో బాల- బాలికల అంతర్ జిల్లాల చాంపియన్షిప్- 2025 పోటీలు జరగనున్నాయి. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సౌజన్యంతో ఖో ఖో అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్రీడ పోటీలు జరగనున్నాయి. ఈ మేరకు గురువారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మైత్రి మైదానంలో క్రీడల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. 33 జిల్లాల నుండి తరలివచ్చే క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి సదుపాయంతో పాటు అల్పాహారం, భోజనం సదుపాయాలను సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఏడాది పొడుపున వివిధ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ పోటీలకు పటాన్చెరు మైత్రి మైదానాని వేదికగా నిలుపుతున్నామని తెలిపారు. కోకో క్రీడకు మరింత ప్రాచుర్యం అందించేలా రాష్ట్రస్థాయి పోటీలు దోహదపడతాయని తెలిపారు.

# అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కుపాదం

**- బెల్టు షాపులు నడిపితే జైలుకే**

**- కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : నిరంజన్ రెడ్డి హెచ్చరిక**



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ రూరల్ పోలీస్ మండల పరిధిలో అక్రమంగా బెల్టుషాపులు నడుపుతున్న వ్యక్తులు, అలాగే గత ఎన్నికల సమయంలో కేసులు నమోదైన వారిపై పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో గోపాల్ పూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి శివశంకర్,బొమ్మకల్ గ్రామానికి చెందిన గూట్ల శ్రీనివాస్, బొడిగె ఆంజనేయులు, సబ్బాని రమేష్, కందుల శ్రీనివాస్, బుస సాయి తేజ, శ్రీరామోజు శ్రీనివాస్‌బీ దుర్శేడ్ గ్రామానికి చెందిన వల్లబోయిన ఊర్మిల, ఇరుకుల్ల గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్, బుర్ర మల్లేశంబీ చేగుర్తి గ్రామానికి చెందిన గుర్రం బాపు, గూడల రాజేశ్వరిబీ దుర్గమ్మ గడ్డకు చెందిన తోటపల్లి ప్రవీణ్‌తో పాటు కమ్యూనల్ సస్పెక్ట్ షీటర్స్ అయిన అప్పారావు, అగస్త్య ఆకాష్, బుర్ర వంశీమొత్తం 15 మందిని కరీంనగర్ రూరల్ తహసీల్దార్ ముందు గురువారం హాజరుపరిచి లక్ష రూపాయల పూచీకత్తుతో బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, ఇకపై ఎవరైనా అక్రమంగా బెల్టు షాపులు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.

# డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కు శుభాకాంక్షలు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన తోటకూర వజ్రేశ్ యాదవ్ ను మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్, అగ్రికల్చర్ డైరెక్టర్ రేగు రాజు, మధుకర్ యాదవ్ ,సీనియర్ నాయకులు సద్ది సంజీవరెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్ ,దుర్గం వెంకటేష్ ,లింగం ,పూడూరు సత్తిరెడ్డి నరేందర్, పత్తి ఆంజనేయులు, రంజిత్ రెడ్డి ,టైలర్ రాజు ,రాజశేఖర్ రెడ్డి ,రఘుపతి రెడ్డి ,మహిళా అధ్యక్షురాలు ప్రేమలత తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అసత్యపు ఆరోపణలకు

# పెట్టింది పేరు బిఆర్ఎస్ పార్టీ.

**గతంలో మేడిగడ్డ బ్యారేజ్ కుంగడం వాస్తవం కాదా.**

**చెక్ డ్యామ్ ల నిర్మాణం పై విజిలెన్స్ విచారణ జరిపించాలి.**





మంథని ( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గ పరిధిలోని చెక్ డ్యాముల నిర్మాణంపై విజిలెన్స్ విచారణ జరిపించాలి. అసత్యపు ఆరోపణలకు మారుపేరు బీఆర్ఎస్ నాయకులని టిపిసిసి ఎన్నికల కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, న్యాయవాది శశిభూషణ్ కాచే మండిపడ్డారు. గురువారం మంథని పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరు పై నాణ్యత లేకుండా నిర్మించిన చెక్ డ్యాంలు కూలిపోవడంపై మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు బాధ్యత వహించాలని ఆయన తెలిపారు. గుంపుల వద్ద మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యాం నాణ్యత లోపంతో కూలిపోతే బాంబులుతో పేల్చి వేశారని అసత్యపు ఆరోపణలు చేయడం బీఆర్ఎస్ నాయకులు అనడం హాస్యస్పదమని తెలిపారు. అసత్యపు ఆరోపణలు వారు మానుకోవాలని తగిన సమయంలో ప్రజల బుద్ధి చెబుతారని సూచించారు. గతం ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోతే బాంబులతో పేల్చారని అప్పుడు అసత్యపు ఆరోపణలు చేస్తూ తెలంగాణ, మహారాష్ట్ర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేశారని గుర్తు చేశారు. మానేరు పై దాదాపు రూ. 300 కోట్లతో నిర్మించిన చెక్ డ్యాంలు గాలికి కూలిపోయి వరదల్లో కొట్టుకుపోయాయని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సంఘటన జరిగితే కుంగిపోవడం, ప్రస్తుత ప్రభుత్వంలో సంఘటన జరిగితే పేల్చివేయడం అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

గత ప్రభుత్వంలో ఓడేడు మానేరుపై నిర్మించిన బ్రిడ్జి గాలివానికి కొట్టుకుపోయింది నిజం కాదా అని బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. మాజీ నీటి పారుదల శాఖ మంత్రి స్వీయ పర్యవేక్షణలో నిర్మించిన కాళేశ్వరం బ్యారేజ్, చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు నాసిరకంతో నిర్మించి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. గత ప్రభుత్వ కట్టడాల పైన విజిలెన్స్ అధికారులు విచారణ జరిపి వెంటనే గత ప్రభుత్వ ప్రతినిధుల పైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రస్తుత రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు గత ప్రభుత్వ అవినీతిపైన ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పాత్రికేయుల సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, ఆర్టిఏ సభ్యుడు సురేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు శంకర్, పర్వవన మోహన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల కళాకారులకు

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**- ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్, కళా తపస్వీ : యెల్ల పోశెట్టి**





వేములవాడ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నవంబర్ 27 (గురువారం) జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఉద్యమకారుల కళాకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, యుద్ధప్రాతిపదికన ఉద్యమ కళాకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించారు.ఉద్యమకారుల కళాకారులను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీ, సంక్షేమ బోర్డు ఏర్పాటు,అర్హులకు నెలకు రూ.25 వేల గౌరవ వేతనం, తెలంగాణ సాంస్కృతిక సారధి ద్వారా 1000 మందికి ఉపాధి అవకాశాలు, ఉచిత బస్సు- రైలు సౌకర్యం, 250 గజాల స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సమావేశం ప్రారంభంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్ కళాబృందం తెలంగాణ జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, జస్టిస్ చంద్ర కుమార్, ఓరుగంటి ఆనంద్, మురళీధర్ దేశ్‌పాండే, గుండు దయానంద్, ప్రజా ఐక్య కూటమి రాష్ట్ర కన్వీనర్ దాసు సురేష్, జ్యోతి రెడ్డి, గద్దం సుధాకర్, కొలిపాక భాస్కర్, నాగల సుధాకర్, కుమారస్వామి, వెంగళ భాస్కర్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాల్గొన్న రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులందరికీ యెల్ల పోశెట్టి కృతజ్ఞతలు తెలిపారు.

# విజ్ఞాన్ స్కూల్లో ఘనంగా మారథాన్






మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ మున్సిపాలిటీలోని అత్వెల్లి గ్రామంలో గల విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్ ఆధ్వర్యంలో "మారథాన్" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ , మాజీ కౌన్సిలర్ దేవ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ చెట్లను మనం కాపాడితే అవి మనల్ని కాపాడతాయని. వర్షాలు సకాలంలో కురిసి పంటలు పండాలన్నా, మానవాళి జీవనానికి సకల జీవకోటికి ప్రాణవాయువు ఎంతో అవసరమని పేర్కొన్నారు.అలాంటి ప్రకృతి జీవనాధారమైన చెట్లను ఇష్టం వచ్చినట్లు నరికివేస్తున్నారు. ఇది సరికాదు, భావితరాలకు వాటి విలువలను తెలియజేస్తూ, ప్రతిఒక్కరూ చెట్లను పెంచి మానవాళి అభివృద్ధికి అందరూ కృషిచేయాలన్నారు.విజ్ఞాన్ స్కూల్ చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఎస్సై సురేష్ అభినందించారు.ప్రజలలో చైతన్యం నింప డానికి చేపట్టిన ఈ మారథాన్ కార్యకమంలో సుమారు 600 మంది విద్యార్థినీ- విద్యార్థులు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు మారథాన్ లో భాగంగా 10 కిలో మీటర్ల పరుగును ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.విజ్ఞాన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏవి. లక్ష్మిమాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే కాకుండా సమాజ చైతన్య కార్యక్రమాలలో కూడా విద్యార్థులను భాగస్వాములుగా చేస్తూ చేపట్టిన ఈ మారథాన్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## బీసీ రిజర్వేషన్లపై విద్యానగర్‌లో

# రౌండ్ టేబుల్ సమావేశం


**- జీఓ 46తో అన్యాయం - బీసీ నేతలు**



వేములవాడ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ విద్యానగర్‌లోని ఆర్.కృష్ణయ్య బీసీ జేఏసీ చైర్మన్ నివాసంలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నేతల అత్యవసర సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో బీసీలకు రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి, చివరకు జీఓ 46తో పంచాయతీ ఎన్నికలు నిర్వహించడాన్ని బీసీ సంఘాలు తీవ్రంగా ఖండించాయి.జీఓ 46 అమలుతో గతంలో ఉన్న 23 శాతం బీసీ రిజర్వేషన్లు కూడా తగ్గిపోయి, కేవలం 17 శాతం మాత్రమే అమలవుతున్నాయని పేర్కొంటూ, ఇది బీసీ వర్గాలపై తీరని అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు జరపడం అన్యాయమని స్పష్టం చేశారు.వెంటనే జీఓ 46ను రద్దు చేసి పంచాయతీ ఎన్నికలను నిలిపివేయాలని, డిసెంబర్ 1 నుంచి జరిగే పార్లమెంటు సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై బిల్లులు ఆమోదించేలా సమిష్టి ఉద్యమం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాట నిలబెట్టుకునే వరకు పోరాటాన్ని ఆపేది లేదని సమావేశంలో తీర్మానించారు.ఈ సమావేశంలో కొండ దేవయ్య – రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్,

బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,పొలాస నరేందర్ – రాష్ట్ర నేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా,ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు,పొలాస వాసు – రాష్ట్ర కార్యదర్శి,ఆర్.వి. మహేందర్ – గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, తదితర రాష్ట్ర, జిల్లా స్థాయి బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఇళయరాజా పాటల గొడవ ఆగేలా లేదు



తన పాత సినిమా పాటలను అనుమతి లేకుండా వాడుకోవడం గురించి నిర్మాణ సంస్థల మీద ఇళయరాజా చేస్తున్న యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదు. ఆ మధ్య గుడ్ బ్యాడ్ అగ్లీ గురించి కోర్టు మెట్లు ఎక్కి నెట్ ఫ్లిక్స్ వెర్షన్ లో వాటిని మార్పించే దాకా వదల్లేదు. అఫ్కోర్స్ థియేటర్ రిలీజ్ లో అందరూ చూసేశారు, అది వేరే సంగతి. తాజాగా డ్యూడ్ విషయంలోనూ ఇది రిపీట్ అయ్యింది. పర్మిషన్లు లేకుండా సాంగ్స్ తీసుకున్నారు కాబట్టి వాటిని మార్చడమో లేదా బ్యాన్ చేసేలా చర్యలు తీసుకోవాలని రాజా తరఫున లాయర్ చెన్నై హై కోర్టులో వాదించారు. అయితే జడ్జ్ ఈ సందర్భంగా పలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. అసలు ఇంత కాలం ఎందుకు మౌనంగా ఉంటున్నారని, రిలీజ్ అయిపోయి ఓటిటిలో వచ్చే దాకా ఎందుకు ఆగుతున్నారని రాజా న్యాయవాదిని ప్రశ్నించారు. మూడు దశాబ్దాల తర్వాత కూడా ఇళయరాజా పాటలను జనం ఆస్వాదిస్తున్నప్పుడు ఇప్పుడెందుకు వద్దంటున్నారని అడిగారు. దీనికి బదులుగా పాటల కాపీ రైట్స్ తమ వద్ద ఉన్నాయని, అందుకే ఆక్షేపిస్తున్నామని లాయర్ చెప్పారు. మైత్రి తరఫున న్యాయవాది వాదన వినిపిస్తూ పాటల హక్కులు ఎకో కంపెనీ నుంచి సోనీ సంస్థ కొనుక్కుందని, తాము అనుమతులు, రాయల్టీలు కట్టే వాడుకున్నామని వివరించారు. విచారణ వాయిదా పడింది. ఇటీవలే విడుదలైన తమిళ సినిమా మాస్క్ నిర్మాతలు ఇలాంటి ఇబ్బంది రాకుండా ఇళయరాజాను ముందే కలిసి అయన పర్మిషన్ తో ఏకంగా ఆరు సాంగ్స్ వాడుకున్నారు. అన్నీ క్లాసిక్ చార్ట్ బస్టర్స్ కావడం గమనార్హం. మాస్క్ పెద్దగా మేజిక్ చేయడం లేదు కానీ కెవిన్ హీరో కావడంతో ఉన్నంతలో ఏదో నెట్టుకొస్తోంది. వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాంలో హీరో ఇంట్రోకి వాడింది కూడా ఇళయరాజా పాటే. కాకపోతే ముందే అనుమతి తీసుకోవడం వల్ల సమస్య రాలేదట. ఏది ఏమైనా ఇసైజ్ఞాని పాటలు వాడుకునే విషయంలో ఇకనైనా డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు ఈ కాపీ రైట్ చట్టాలను హక్కులను బాగా చదివి ప్రొసీడ్ కావడం బెటర్.



# మళ్లీ రౌడీ బేబీ జంట

సౌత్ ఇండియన్ సినిమా పాటల్లో రౌడీ బేబీది ప్రత్యేకమైన స్థానం. 2018లో వచ్చిన మారి-2 మూవీలోని ఈ పాట యూట్యూబ్‌ను ఒక ఊపు ఊపేసింది. అందులో ధనుస్, సాయిపల్లవి జోడీ కెమిస్ట్రీ, వాళ్లిద్దరి డ్యాన్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే. మారి-2 సినిమాలో పెద్దగా విషయం లేకపోయినా బాగా ఆడిందంటే.. ఈ పాట ఓ ముఖ్య కారణం. ధనుష్, సాయిపల్లవిల నటన కూడా సినిమాను కొంతమేర నిలబెట్టింది. ఐతే గ్రేట్ పెర్ఫామర్లు అయిన ధనుష్, సాయిపల్లవిల కాంబినేషన్‌ను ఇంకా బెటర్ స్టోరీలో చూడాలని చాలామందికి అనిపించింది.మళ్లీ ఈ జంట కలిసి నటిస్తే చూడాలని ఎప్పట్నుంచో వారి అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు వచ్చే ఏడాది ఈ ద్వయాన్ని మళ్లీ వెండితెరపై చూడబోతున్నాం. ధనుష్ కొత్త సినిమాలో సాయిపల్లవి కథానాయికగా ఖరారైందన్నది కోలీవుడ్ తాజా సమాచారం. ఈ ఏడాది ఇప్పటికే కుబేర, ఇడ్లీ కడై సినిమాలతో ప్రేక్షకులను పలకరించాడు ధనుష్. శుక్రవారం బాలీవుడ్ మూవీ తేరే ఇష్క్ మేతో బాక్సాఫీస్ బరిలో నిలుస్తున్నాడతను. ప్రస్తుతం అతను సూపర్ హిట్ థ్రిల్లర్ మూవీ పోర్ తొళిల్‌తో దర్శకుడిగా ఆకట్టుకున్న విఘ్నేష్ రాజా దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. దీని తర్వాత అమరన్ దర్శకుడు రాజ్ కుమార్ పెరియస్వామితో ఒక సినిమా చేయడానికి అంగీకారం కుదిరింది. ఆ సినిమాకు సాయిపల్లవిని కథానాయికగా ఖరారు చేశారట. అమరన్ మూవీలో సాయిపల్లవి పాత్రకు, నటనకు ఎంతగా ప్రశంసలు దక్కాయో తెలిసిందే. ఈ సినిమా ఆమెతో పాటు రాజ్ కుమార్‌కూ గొప్ప పేరు తెచ్చిపెట్టింది. దీంతో తన తర్వాతి సినిమాకూ సాయిపల్లవినే హీరోయిన్‌గా తీసుకుంటున్నాడు రాజ్ కుమార్.

# ప్రభాస్ సినిమాలో ఆఫర్ రావడాన్ని నమ్మలేదు

రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న వరుస చిత్రాల్లో 'ది రాజాసాబ్' ఒకటి. పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతోన్న ఈ మూవీకి మారుతి దర్శకత్వం వహిస్తున్నాడు. హారర్ కామెడీ బ్యాక్‌డ్యాప్‌లో వస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, వివేక్ కూచిబొట్ల ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తో పాటు రిద్ధి కుమార్ కూడా హీరోయిన్‌గా నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన ట్రైలర్, టీజర్‌లో ఈ హీరోయిన్స్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఇదిలా ఉంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హీరోయిన్ రిద్ధి కుమార్.. అసలు ఈ సినిమాలో తాను ఎలా భాగం అయిందో చెప్పుకొచ్చింది.నాఖచీ నుండి కాల్ వచ్చింది.. మేము ప్రభాస్‌తో సినిమా చేస్తున్నాము.. అందులో మిమ్మల్ని హీరోయిన్‌గా కోరుకుంటున్నాము మీకు ఇష్టమేనా అని అడిగారు. అది వినగానే నేను ప్రాంక్ కాల్ అనుకున్నా. నా మేనేజర్‌తో వెరిఫై చేయడానికి ఫోన్ చేయించాను. అప్పుడు వాళ్లు "మీకు ప్రభాస్ తెలుసా?" అని అడిగారు. నేను "అవును!" అని అన్నాను. లుక్ టెస్ట్ ఇవ్వమంటే ఇచ్చాను.. ఆడిషన్ చేశారు.. దీంతో ఈ రోజు నేను ఇక్కడ ఉన్నాను.. నిజంగా దీన్ని నేను నమ్మలేకపోయాను.. ప్రభాస్ నటిస్తున్న ది రాజాసాబ్‌లో నేను భాగం కావడం నిజంగా చాలా సంతోషంగా ఉంది' అంటూ ఆనందం వ్యక్తం చేసింది రిద్ధి కుమార్.



# ఎంత బాధపడ్డానో నాకే తెలుసు



గత కొద్దిరోజులో మంచు ఫ్యామిలీలో గొడవలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఏకంగా మీడియా ముందుకే వచ్చి మంచు మనోజ్ తన తండ్రి మోహన్ బాబు, విష్ణుపై ఆరోపణలు చేశారు. దీంతో మంచు ఫ్యామిలీలో గొడవలు తారాస్థాయికి చేరినట్టు క్లారిటీ వచ్చింది.

ఇక ఈ గొడవలపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మంచు లక్ష్మి కీలక వ్యాఖ్యలు చేశారు. దేవుడు కనిపించి ఓ వరం కోరుకోవాలని అంటే తన కుటుంబం అంతా మళ్లీ కలిసిపోవాలని కోరుకుంటానని చెప్పారు. కుటుంబాల్లో గొడవలు సహజం అని కానీ మనకు చివరకు మిగిలేది రక్త సంబంధీకులే అని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి అన్నారు. ఫ్యామిలీతో కలిసి ఉండటానికి ఎన్ని పోరాటాలు అయినా చేయాలి కానీ దూరాన్ని పెంచుకోకూడదన్నారు. తాను ముంబాయిలో ఉంటానని ఇక్కడి విషయాలు తెలిసినా వాటి గురించి బాధపడను అని కొంతమంది వార్తలు రాశారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఎంత బాధపడ్డానో తనకే తెలుసని చెప్పారు. వివాదం గురించి ఏమీ మాట్లాడలేదు కాబట్టి ఎవరికి నచ్చినట్టు వాళ్లు రాసుకున్నారని మండిపడ్డారు. ఇలాంటి వివాదాలు వస్తాయని అనుకోలేదని, తన కుటుంబం గురించి ఎంత బాధపడ్డానో తనకే తెలుసున్నారు. తన బాధ గురించి బయటివాళ్లకు తెలియాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

## సంక్రాతి బరిలో శర్వానంద్ సినిమా..



చార్మింగ్ స్టార్ శర్వానంద్ ప్రస్తుతం 'నారి నారి నడుమ మురారి' సినిమాతో బిజీగా ఉన్నాడు. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సాక్షి వైద్య, సంయుక్త హీరోయిన్లుగా నటిస్తున్నారు.ప్రజెంట్ షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే వచ్చిన ప్రతి అప్డేట్ ప్రేక్షకులను ఎంతోగానో ఆకట్టుకోగా.. ఈ చిత్రం సంక్రాంతి బరిలో రాబోతున్నట్లు ఇప్పటికే అప్డేట్ వచ్చిన విషయం తెలిసిందే. అయితే.. ఇప్పుడు ఈ రిలీజ్ డేట్‌పై కొన్ని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. నారి నారి నడుమ మురారి చిత్రం సంక్రాంతికి రిలీజ్ అవ్వడం అనేది ఇప్పుడు పూర్తిగా దాని ఔ ఒప్పందంపై ఆధారపడి ఉందట. ఒప్పందం కుదిరితే ఈ చిత్రం అధికారికంగా పండుగ రేసుకు వస్తుందని నెట్టింట వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఈ చిత్రం ఓటీటీ డీల్ కంప్లీట్ కాకపోతే.. సంక్రాంతి రేసులో ఉండకపోవచ్చని సమాచారం. అయితే.. ఒప్పందం కుదిరేలోపు తుది కాపీ సిద్ధంగా ఉన్నందున మిగిలిన షూటింగ్‌ను వచ్చే వారం తిరిగి ప్రారంభించడానికి బృందం సన్నాహాలు చేస్తోందని టాలీవుడ్ వర్గాల నుంచి టాక్. ఇక ఈ సినిమా ఓటీటీ డీల్‌పై ఏదో ఒక అప్డేట్ వస్తే కానీ 'నారి నారి నడుమ మురారి' సంక్రాంతికి వస్తుందో లేదో వేచి చూడాల్సి ఉంది.

# నిజాయితీగా కష్టపడితే దేవుడు సక్సెస్ ఇస్తాడు

నిజాయితీగా కష్టపడి సినిమా చేస్తే దేవుడు సక్సెస్ ఇస్తాడు అంటున్నాడు హీరో శ్రీ విష్ణు. అఖిల్ రాజ్, తేజస్విని జంటగా నటించిన 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమా లేటెస్ట్‌గా థియేటర్స్‌లో రిలీజై ఘన విజయాన్ని దక్కించుకుంది.హార్ట్ టచింగ్ లవ్ స్టోరీ అంటూ ప్రేక్షకులు, క్రిటిక్స్ ఈ సినిమాకు ప్రశంసలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ సెలబ్రేషన్స్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో శ్రీ విష్ణు, డైరెక్టర్ బాబీ ముఖ్య అతిథులుగా పాల్గొని సినిమాపై ప్రశంసలు కురిపించారు.డైరెక్టర్ బాబీ మాట్లాడుతూ.. 'ఒక సినిమాతో ఇలా టీమ్ అంతా ఎమోషనల్‌గా కనెక్ట్ కావడం ఫస్ట్ టైమ్ చూస్తున్నా. అరగంట కదా అని ఈ ఈవెంట్‌కు వచ్చాను కానీ వీళ్లందరి చూస్తుంటే నేను వెళ్లాల్సిన ఫ్యామిలీ ప్రోగ్రాం క్యాన్సిల్ చేసుకున్నా. వేణు అంటే నాకు చాలా ఇష్టం. ఆయనను చూస్తుంటే నాకూ ప్రొడ్యూసర్ కావాలని ఉంది. డైరెక్టర్ సాయిలు అమీర్ పేట ఛాలెంజ్ చేసినప్పుడు ఒక సాటి డైరెక్టర్ గా భయమేసింది. కానీ ఈ రోజు సాయిలు బాక్సాఫీస్ బద్దలు



కొట్టే సక్సెస్ ఇచ్చాడు. అఖిల్, తేజస్వినీ మరిన్ని మంచి మూవీస్ చేయాలి. చైతన్యకు మంచి ఫ్యూచర్ ఉంది. ఈ సినిమా చూడండి అని చెప్పాల్సిన పని లేదు. ఈ వేదిక మీద కనిపిస్తున్న ఆనందమే విజయాన్ని చూపిస్తోంది' అన్నారు. హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ.. 'మనం నిజాయితీగా కష్టపడి పనిచేస్తే విజయాన్ని దేవుడు తప్పకుండా అందిస్తాడు. ఈ టీమ్‌కు కూడా అలాంటి సక్సెస్ అందించాడు. ఈ యంగ్ టీమ్ సక్సెస్ సెలబ్రేషన్స్‌లో పాల్గొనడం నాకొక హ్యాపీ మూమెంట్. దేవుడు మనుషుల రూపంలోనే మనకు హెల్ప్ చేస్తుంటాడు.

మా కెరీర్ బిగినింగ్‌లో ఎవరు హెల్ప్ చేసినా దేవుడిగా భావించేవాళ్లం. ఇప్పుడు నెలకో కంటెంట్ ఉన్న చిన్న సినిమా రిలీజ్‌కు తీసుకొస్తూ వంశీ నందిపాటి, బన్నీ వాస్ అలాంటి ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రెడబిలిటీ వంశీ, బన్నీ వాస్‌కు లైఫ్‌లో చాలా హెల్ప్ అవుతుంది.

# నాకు ఇష్టమైన రోల్ ఇదే..



'వినాయకుడు, విలేజ్‌లో వినాయకుడు, కేరింత' వంటి చిత్రాలను ప్రేక్షకులకు అందించిన డైరెక్టర్ సాయికిరణ్ అడివి దర్శకత్వంలో రాబోతున్న లేటెస్ట్ మూవీ '16 రోజుల పండగ'. ఈ చిత్రంతో సాయి కృష్ణ దమ్మాలపాటి హీరోగా పరిచయం అవుతున్నారు. గోపిక ఉదయన్ హీరోయిన్. ఈ చిత్రంలో రేణు దేశాయ్, అనసూయ భరద్వాజ్, వెన్నల కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రదా పిక్చర్స్, సాయి సినీ చిత్ర బ్యానర్ పై ప్రొడక్షన్ నెం-1గా సురేష్ కుమార్ దేవత, హరిత దుద్దుకూరు, ప్రతిభ అడివి నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా స్టార్ట్ అయింది. ముహూర్తపు సన్నివేశానికి కోన వెంకట్, కేకే రాధా మోహన్ నిర్మాతలకి స్క్రిప్ట్ అందించారు. డైరెక్టర్ శేఖర్ కమ్ముల క్లాప్ కొట్టారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ కెమరా స్విచాన్ చేశారు. ఫస్ట్ షాట్‌కు డి సురేష్ బాబు గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాతలు అల్లు అరవింద్, మైత్రి రవి దామోదర ప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరై టీమ్‌కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సాయి కిరణ్ అడివి మాట్లాడుతూ.. ప్రదా పిక్చర్స్, సాయి సినీ చిత్ర బ్యానర్ పై '16 రోజుల పండగ' సినిమా ఈ రోజు ప్రారంభం కావడం ఆనందంగా ఉంది. ఈ వేడుకకు వచ్చిన శేఖర్ కమ్ముల, సురేష్ బాబు, కోన వెంకట్, రాధా మోహన్‌లకు ధన్యవాదాలు. '16 రోజుల పండగ' టైటిల్‌ని సజెస్ట్ చేసింది కృష్ణ వంశీ. ఆయనకి కథ విపరీతంగా నచ్చి ఈ టైటిల్ పెట్టమని చెప్పారు. కృష్ణ వంశీకి థాంక్ యూ' అని అన్నారు. రేణు దేశాయ్ మాట్లాడుతూ.. సాయి కిరణ్ కోవిడ్ లాక్ డౌన్‌కి ముందే ఈ కథ చెప్పారు. నాకు చాలా నచ్చింది. వెంటనే చేస్తానని చెప్పాను. ఇందులో అత్తమ్మ రోల్ చేస్తున్నాను. నా ఏజ్‌కి సరిపోతుందా అనిపించింది.

# ప్రతి ఒక్కరైతుకు యూరియా అందించడం మా బాధ్యత

**- ఏవో వెంకటేష్**



ధర్పల్లి (ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల పరిధిలో ప్రతి రైతు కు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయి ఏ రైతు కూడా ఆందోళన చెందవద్దు మీ అవసరాలు కొనుగోలు చేయండి ఏది అవసరమో అది కొనండి అవసరానికి మించి కొని మీ ఇంట్లో యూరియా స్టాక్ ఉంచుకుంటే ఇంకో రైతుకు అందకుండా పోతుంది కావున ఇలా చేయద్దు ప్రైవేటు దుకాణాల వద్ద కూడా నిలువలు ఉన్నాయి అవసరానికి మించి యూరియా కొనుగోలు చేసి ఇంట్లో పెట్టుకోవద్దు మీరు అలా చేసినట్లయితే మీ వెనుక రైతులకు యూరియా అందక కృత్రిమ కొరత ఏర్పడుతుంది మందులు సరిపడాక రైతులు ఆందోళన చెందుతారు మీకు ఎప్పుడు కావాలన్నా 1తేప్పించి ఇవ్వగలము ప్రతి ఎకరకు 20 కిలోల జింక్ నాటు వేసేముందు వేయాలి అని దర్పల్లి వ్యవసాయ అధికారి వెంకటేష్ తెలిపారు

# ఎగ్లాస్పూర్ కేంద్రంలో సూరాయపల్లె సర్పంచుల నామినేషన్ల పర్వం.

**సేవే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కర్ణ కృష్ణ నామినేషన్ దాఖలు.**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండల పరిధిలోని సూరాయపల్లి గ్రామం నుంచి కర్ణ కృష్ణ ఎస్సీ దళిత అభ్యర్థిగా రెండోసారి బరిలో నిలవబోతున్నాడు ఈయన శ్రీపాదరావు శ్రీధర్ బాబు తండ్రి కొడుకుల అనుబంధంతో వారి ఆశయ సాధనలో ఒక అడుగు ముందుకేస్తూ వారి ఆధార అభిమానంతో పేద ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పముతో ముందుకెళుతున్న తరుణంలో ప్రజలందరూ ఆశీర్వదించి రెండోసారిగా సర్పంచ్ గా గెలిపించాలని వారి అందరికీ నేను రుణపడి ఉంటాను అని సేవ చేసే భాగ్యం నాకు కలిగించాలని ప్రజల మన్ననలు నాకు కావాలని పేద ప్రజలను నేను మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. కాంగ్రెస్ పార్టీ అంటే ఒక ఘనమైన చరిత్ర ఉందని తెలంగాణలోని ప్రజలందరికీ తెలుసు. మంథని నియోజకవర్గంలోని ప్రజలే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన చరిత్ర నిలిచిపోయింది ఈ సదా అవకాశాన్ని పేద ప్రజలు గ్రహించి నాకు అవకాశం ఇస్తారని మీకు అందరికీ సేవ చేసే భాగ్యం కలిగిస్తారని నేను మిమ్మల్ని అందరిని మనస్పూర్తిగా వేడుకుంటున్నాను.

# పుట్టపాక గ్రామంలో సర్పంచ్ నామినేషన్ల పర్వం ప్రారంభం.

**ఇల్లుటం వెంకటేష్ సర్పంచి నామినేషన్ ఘనంగా దాఖలు చేశారు**

**ఎల్లుటం వెంకటేష్ సర్పంచ్ నామినేషన్ ను స్వీకరించిన రిటర్నింగ్ అధికారులు.**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలంలోని పుట్టపాక గ్రామంలో జరిగిన నామినేషన్ పర్వంలో ఇల్లుటం వెంకటేష్, శ్రీపాదరావు సౌజన్యంతో శ్రీధర్ బాబు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్ సారథ్యంలో నామినేషన్ ఘనంగా దాఖలు చేశారు. మంథని మార్కెట్ చైర్మన్ ఉడుదుల వెంకన్న అనుబంధంతో పుట్టపాక గ్రామంలో వీరందరూ ఆశీస్సులతో ముందుకెళ్తానని ప్రజలందరూ బాగోగులు చూస్తానని పుట్టపాక గ్రామంలోని ప్రజల ఆశీస్సులతో ఈ గ్రామ సర్పంచిగా అందరి మన్ననలు పొందుతూ సింగిల్ విండో చైర్మన్ వారి సహకారంతో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సేవా దృక్పథంతో నామినేషన్ దాఖలు చేసి పేద ప్రజల రుణం తీర్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని నన్ను మీరందరూ ఆశీర్వదించాలని మీ కోరిక మేరకే పుట్టపాక గ్రామంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని నేను మీకు మాటిస్తున్నాను. తాత ముత్తాతల నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ శ్రీపాదరావుకు సేవ చేస్తూ శ్రీధర్ బాబు శ్రీధర్ బాబు మన్ననలతో దేదీప్యమానంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి అనే నినాదాన్ని కొనసాగించుకుంటూ తలకు తోచిన వంతు సహాయం చేసుకుంటూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అభివృద్ధికి చేదోడు వాదోడుగా నిలిచి గతంలో గతంలో ప్రతిపక్ష నాయకుడైన వైయస్ రాజశేఖర్ రెడ్డి అభినందనలతో సేవ చేసుకుంటూ ప్రతి ఒక్కరికి ఆధర అభిమానంగా నిలుస్తూ వారి సేవే పరమావధిగా ఉపయోగించుకుంటూ కాంగ్రెస్ పార్టీని అంటగాగుతూ ఈ గ్రామాన్ని ఎవరు చేయలేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని పుట్టపాక గ్రామంలోని ప్రజలకు నేను నా మనస్ఫూర్తిగా మాటిస్తున్నాను. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సాట్లపల్లి సంతోష్ ,కన్నూరు రవి ,ఐలి శ్రీనివాస్, కన్నూరి రాజబాబు, మంథని కొమురయ్య,. శీలం ప్రభాకర్, గ్రామపంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న 6 టిప్పర్లను సీజ్ చేసి కేసు నమోదు

**- ధర్మపురి ఎస్సై మహేష్**

జగిత్యాల(ప్రశ్న న్యూస్) ధర్మపురి మండలం శివారులో గల మగ్గిడి ఆరెపల్లి గ్రామాల నుండి గోదావరిలోని ఇసుకను అక్రమంగా 2025 నవంబర్ 27 అర్ధరాత్రి ఇంచుమించు 2 గంటల ప్రాంతంలో అణాధికారంగా తరలిస్తున్న ఆరు టిప్పర్లను ధర్మపురి మండల తాహసిల్దార్ వారి సిబ్బందితో పట్టుకోవడం జరిగిందని తెలిపారు. అట్టి టిప్పర్లను ధర్మపురి పోలీస్ స్టేషన్ కు తరలించగా ధర్మపురి ఆర్ ఐ ఫిర్యాదు మేరకు అట్టి టిప్పర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది అని ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మర్డర్ జరిగిన ప్రదేశంలో కారం చల్లిన దుండగులు







శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి మండలంలోని పుల్లారెడ్డి కండిగ గ్రామంలో వైసిపి శ్రీకాళహస్తి మండలాధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఇంటిలో వారి తల్లి తండ్రులపై కత్తులతో దుండగులు దాడి. ఈ దాడిలో ఆయన తల్లి చెవిరెడ్డి జయం మృతి, తండ్రి చెవిరెడ్డి మహదేవ రెడ్డి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.అది గమనించిన స్థానికులు ఆయన్ని శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి తరలించారు.మరి అనుకుంటున్నారు చుట్టుపక్కల వాళ్ళు చుట్టుపక్కల గ్రామస్తులు విచారించగా ఇంటి పనిమనిషి వాకిలి ముగ్గేయడానికి వచ్చి తలుపు తడితే ఎంతకి తీయకపోవడంతో పక్కన వాళ్లని పిలవడంతో వర్షుడ్ని ఇంటికి చేరుకుని చెవిరెడ్డి మహదేవరెడ్డిని ఆసుపత్రికి తరలించారు అన్నారు.ఇంటికి వచ్చిన దుండగులు వచ్చిన దారిని కాకుండా వేరే దారిన వెళ్లినట్టు వారు తెలిపారు. దీనిపై రవి మనోహర్ ఆచారి మాట్లాడుతూ పూర్తి వివరాలను పరిశీలించి తదుపరి విషయాలను వెల్లడిస్తామని ఆయన తెలిపారు. ఈ ఘటనపై రాష్ట్ర వైఎస్సార్సీపి రైతు విభాగం అధికార ప్రతినిధి పుల్లూరు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ హత్యను రాజకీయ కోణంలో కూడా పరిశీలించాలన్నారు. వృద్ధ మహిళను పాసవికంగా దాడి చేసి హత్య చేసి భర్తను తీవ్రంగా గాయపరిచిన ప్రదేశంలో ఎటువంటి ఆధారాలు దొరకకుండా దుండగులు కారంపొడి చల్లారని సమాచారం. దొరక్కుండా చాకచక్యంగా వ్యవహరించి క్లూస్ టీం కు కూడా ఆధారాలు దొరక్కుండా ప్రణాళిక బద్ధంగా హత్య చేసి ఉంటారని సమాచారం. దుండగులు పారిపోయే సమయంలో గోడకు ఉన్న రక్తపు చేతి వేలి ముద్రలు ఉండడంతో పోలీసులు ఆ దిశగా విచారణ వేగవంతం చేశారు. అయితే ఈ హత్య దాడులు కుటుంబం వర్గంలో ఉన్న విభేదాల వలన జరిగిందా లేదా దొంగతనానికి వచ్చి అడ్డుకున్నందుకు హత్య జరిగిందా అనేది పలు అనుమానాలకు దారితీస్తుంది. ఏది ఏమైనా పోలీసులు దర్యాప్తులో వాస్తవాలు తెలుస్తాయి.

# ఏకలవ్య పాఠశాలలో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి



టేకులపల్లి (ప్రశ్న న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న భోదన, భోదనేతర సిబ్బంది పోస్టులలో నియామకం పొందేందుకు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దరఖాస్తులను ఆహ్వానించినట్ల టేకులపల్లి ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ నిశాంత్ కిష్టవ వెల్లడించారు. దరఖాస్తులను ఈ నెల 25 వ తేదీ నుండి డిసెంబరు 10 వ తేదీలోగా దగ్గరలోని ఏకలవ్య పాఠశాలల పనివేళలలో దరఖాస్తులను సమర్పించాలని విజ్ఞప్తి చేసారు. భోదన, భోధనేతర సిబ్బందిని తాత్కాలిక ఉద్యోగులుగా నియామకం జరుగుతుందని తెలిపారు. భోదన సిబ్బందిగా పని చేయుటకు అభ్యర్థుల విద్యార్హతలు, మార్కుల ఆధారంగా డెమో ద్వారా ఎంపిక చేస్తారని వెల్లడించారు. బోదనేతర సిబ్బంది ఎంపికలో గిరిజనులకే ప్రాదాన్యతను మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ క్రింది ఖాళీలకు దరఖాస్తులను ఆహ్వానించినట్లు వెల్లడించారు.

టిజిటి ఇంగ్లీష్ లో ఒక పోస్టుకు ఏదైనా యూనివర్సిటీ నుండి 50 శాతం మార్కులతో సంబంధిత డిగ్రీ పూర్తి చేయడంతో పాటు బిఈడి పూర్తి చేసి ఉండాలని, సి టెట్ పేపర్ 2 లేదా తెలంగాణ టెట్ పాస్ అయి ఉండి సిబిఎస్ఈ ఇంగ్లీష్ మీడియంలో భోదన ప్రావీణ్యత కలిగి ఉండాలని తెలిపారు. మూడు లైబ్రేరియన్ పోస్ట్ లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు, డిగ్రి బిఎల్ఎఎస్ తో పాటు ఎంఎస్ఐఎస్ పూర్తి చేసి ఉండాలన్నారు. 24 సెక్యూరిటీ గార్డు పోస్టులకు సైతం దరఖాస్తులను ఆహ్వానించారని, 10వ తరగతి ఉత్తీర్ణత సాదించాలని, వీరి ఎంపికలో ఎక్స్ ఆర్మీ అభ్యర్థులకు ప్రాదాన్యత కల్పిస్తారని వెల్లడించారు. ఒక ల్యాబ్ అటెండెంట్, 12 మేల్ హెల్పర్, ఆరు వంట మనుషుల, స్వీపర్స్, హౌస్ కీపింగ్, గార్డెనర్ పోస్టులకు సైతం పదవ తరగతి ఉత్తీర్ణత సాదించిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధించిన దరఖాస్తు ఫారాలను ఆయా పాఠశాలలోనే ఉచితంగా పొందాలని ఇతర వివరాలకు 8897306390 సెల్ నెంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో 6 చెక్‌పోస్టులు ఏర్పాటు

**- ఎన్నికల కోడ్ అమలులో అక్రమ మద్యం, నగదు రవాణాపై పోలీసుల ఉక్కుపాదం**

**- నర్సింగాపూర్ చెక్ పోస్టు ఆకస్మిక తనిఖీ**

**- జిల్లా ఎస్పీ: మహేష్ బి.గితే**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ మద్యం, నగదు రవాణా,అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకునేందుకు జిల్లా సరిహద్దుల్లో ఆరు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గురువారం తెలిపారు.తంగళ్ళపల్లి (జిల్లెళ్ల), గంభీరావుపేట్ (పెద్దమ్మ), ముస్తాబాద్ (వెంకట్రావుపల్లి), వేములవాడ రూరల్ (ఫాజుల్ నగర్), బోయినిపల్లి (నర్సింగపూర్), రుద్రంగి (మనాల క్రాస్ రోడ్) ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24/7 పటిష్ట నిఘా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.గురువారం బోయినిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగపూర్ చెక్‌పోస్టును ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి,అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లాలోకి వచ్చే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ మద్యం, నగదు రవాణాను అడ్డుకోవాలని ఆదేశించారు.ఎన్నికల నిబంధనల ప్రకారం సరైన ఆధారాలు లేకుండా రూ.50 వేలకంటే ఎక్కువ నగదు తరలిస్తే సీజ్ చేయాలని తెలిపారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు,వ్యాపారం, పెళ్లిళ్లు వంటి అవసరాల కోసం నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా సంబంధిత పత్రాలు, ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. వాహనాల తనిఖీల్లో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీల్లో వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఎన్నికల వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల(ప్రశ్న న్యూస్) రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ గురువారం అన్ని జిల్లాల ఎస్పీలతో, పోలీస్ కమిషనర్లతో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీజీపీ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు, పోలింగ్ కేంద్రాలు, భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, క్రిటికల్ ప్రాంతాల మీద పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి ప్రణాళికబద్ధంగా పనిచేయాల్సి వుంటుందని. ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని నామినేషన్ మొదలుకొని ఎన్నికలు ముగిసే వరకు పోలీస్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, సరైన రీతిలో బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులతో పాటు, ఎన్నిక సమయంలో నేరాలకు పాల్పడేవారు, పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులను బైండోవర్ చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న పోలీస్ స్టేషన్ ల వారిగా ఎన్నికలు జరిగే గ్రామ పంచాయితీల వివరాలతో పాటు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాల వివరాలను ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల అనంతరం విజేత ర్యాలీ నిర్వహించే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ హాజరై, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున చర్యల వివరాలను డీజీపీకి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తో పాటు, అదనపు ఎస్పీ శ్రీ శేషాద్రిని రెడ్డి, డీఎస్పీ వెంకట రమణ,ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్,రఫీక్ ఖాన్ పాల్గొన్నారు.

# సర్పంచ్ బరిలో... జాగిరి సదానందం..

**- పోతారం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలాలు**

**- గత సర్పంచ్ గా పని చేసిన అనుభవం..**

**- గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి..**

**- జాగిరి సదానందం వైపే పోతారం ఓటర్లు**

**- ఏ నోటా... విన్న సది కె మా ఓటు అంటున్న ప్రజలు..**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండల పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల పర్వం గురువారం నుండి మొదలైంది.మంథని మండలం ఆయా గ్రామాల నుండి సర్పంచ్, వార్డ్ మెంబెర్ లుగా నామినేషన్లు దాఖలాయ్యాయి. అందులో మండలంలోని పోతారం గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిగా జాగిరి సదానందం బరిలో ఉన్నాడు.నామినేషన్ కుడా వేశాడు.ఇంతకు ముందు పోతారం గ్రామానికి సర్పంచ్ గా కూడా చేసిన అనుభవం ఆయనకు ఉంది. గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేశాడు. గ్రామంలో ఆయనకు మంచి పేరు ఉంది.గ్రామం మండలం అనేకాదు. జిల్లాలో మంచి పట్టున్న రాజకీయ నాయకుడు. అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి.గ్రామంలో ప్రజలకు ఏ కష్టం వచ్చిన నేనున్నా అని ముందు ఉంటాడు.అపద వస్తే... ఆదుకుంటాడు.కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకునిగా ఉన్నారు.ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో ఆయన గెలుపుకు మరింత కలిసోచ్చే అవకాశం కూడా ఉంది.దింతో జాగిరి సదానందం వైపే పోతారం ఓటర్లు మొగ్గు చూపుతున్నారు.ఏ నోటా... విన్న సది కె మా ఓటు అంటు ప్రజల్లో ఓ రకమైన చర్చ మొదలైంది.ఏది ఏమైనా ఆయనకే మళ్ళీ ఓటర్లు పట్టాం కట్టనున్నట్లు స్థానిక ఓటర్ల నుండి గట్టి టాక్ వినిపిస్తుంది శ్రీపాదరావు సౌజన్యంతో శ్రీధర్ బాబు ఆశీస్సులతో మళ్లీ పోతారం నుండి సది గెలిచే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని .

# బోయిన్ పల్లి మార్కెట్‌లో తూకంలో దాగిన మోసం

**- డిజిటల్ వెయిట్ తో స్మార్ట్ చోరీ,నష్టపోతున్న వినియోగదారులు**

**- తూనికలు కొలతల అధికారుల జాడేది.? ప్రతి మూడు నెలలకు 1500/రూ వసూల్**

**- బోయిన్ పల్లి మార్కెట్ లో వందల కొద్దీ తూకం కాంటల పరిస్థితి ఇదే**

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్.ఇక్కడికి ప్రతి రోజూ సుమారు ఇరవై ఐదు వేల మంది కూరగాయల కొనుగోలు నిమిత్తం వస్తుంటారు.అలాగే దేశంలో ఉన్న పదిహేడు రాష్ట్రాల నుంచి వివిధ రకాల కూరగాయలు,ఇరవై ఏడు టన్నుల కూరగాయలు దిగుమతి అవుతున్నాయని మార్కెట్ గణాంకాలు చెబుతున్నాయి. నగరంలో ఎన్ని కూరగాయల మార్కెట్ ఉన్నప్పటికీ బోయిన్ పల్లి మార్కెట్ కే క్యూ కడుతున్న ఖరీదుదారులు.ఈ నేపథ్యంలో నిన్న గురువారం ఉదయం బోయిన్ పల్లి మార్కెట్ లో కొన్ని సంఘటనలు చోటు చేసుకున్నాయి. శామీర్ పేట ప్రాంతానికి చెందిన "రవి"అనే ఖరీదు దారులు(వెండర్) నిన్న బోయిన్ పల్లి మార్కెట్ లో "ఆలుగడ్డ"యాభై కేజీలు కొనుగోలు చేస్తే, చాకచక్యంగా వ్యవహరించిన ఖరీదుదారుడు తూకంలో మోసం ఉందన్ని పసి గట్టాడు. నా దగ్గరన్నే మోసమా అంటూ సదరు కమీషన్ ఏజెంట్ దురుసుగా ప్రవర్తించి, చివరగా "రెండు కేజీల" డబ్బులు అక్షరాల ఇరవై రూపాయలు తిరిగి వినియోగదారులకు అప్పజేప్పారు. ఇదే విషయాన్ని "ప్రజా ప్రశ్న" విలేకరితో తనకు జరిగిన మోసాన్ని పంచుకున్నారు సదరు వినియోగదారులు. ఇదే తరహాలోనే బోయిన్ పల్లి మార్కెట్ లో నాలుగు చోట్ల తూకంలో మోసం జరుగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కానీ శామీర్ పేట ప్రాంతానికి చెందిన రవి బోయిన్ పల్లి మార్కెట్ కి సుమారు రెండు దశాబ్దాల నుంచి కూరగాయలు కొనుగోలు చేయాడానికి వస్తున్నానని గత కొంత కాలంగా తూకంలో మోసం జరుగుతుందని కిలో నుంచి రెండు కిలోల వరకు బరువులో తేడా వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ,అలాగే మార్కెట్ అధికారులకు ఫిర్యాదు చేస్తానని కోపంగా వెళ్లిపోయారు. ఇదే తరహాలో మరి కొందరు త్వరలో మార్కెట్ అధికారుల దృష్టికి బరువు మోసాలపై బాధ్యత లేకుండా వ్యవహరిస్తూ, అందినకాడికి దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా ఫిర్యాదు





చేస్తామన్నారు.మరో విషయం ఏమిటంటే బాలానగర్ వాసి రాములమ్మ అనే మహిళ గత ఎనిమిది ఏళ్లుగా బోయిన్ పల్లి మార్కెట్ కి వస్తున్నానని గతంలో ఎప్పుడూ చూడలేని విషయాలు గత కొంత కాలంగా మార్కెట్లో తూకం విషయంలో తేడాలు రావడం వాస్తవమే నని,అలాగే మా లాంటి చిరు వ్యాపారులు వద్ద కూడా దోపిడీ చేయడం సరైన విధానం కాదంటున్నారు. ఉపాధి లేక భర్తను కోల్పోయి ఇంటి పెద్ద దిక్కుగా, కుటుంబ బాధ్యతలు బుజాల మీద వేసుకుని ప్రతి రోజూ ఉదయం ఆరుగంటలకు బోయిన్ పల్లి మార్కెట్ కి వచ్చి వివిధ రకాల కూరగాయలు కొనుగోలు చేసుకొని త్రై బజారులో (అంగళ్లల్లో) విక్రయించగా వచ్చే ఆదాయంతో ఇద్దరి ఆడ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేందుకు శ్రమిస్తుంటే మా కాడ కిలో,రెండు కిలోల తూకం మోసం చేయడం వల్ల వాళ్లేమి పెద్దవాళ్ళు అవుతారు సార్ అంటూ ఆవేదన వ్యక్తం చేసింది.ఈ తరహాలో బోయిన్ పల్లి మార్కెట్ లో "డిజిటల్ వెయిట్ లో జరుగుతున్న మోసాలను ఎండకట్టాల్సిన అధికారులు అడ్రస్ లేకుండా పోతున్నారు.ఇప్పటికైన "తూనికలు కొలతల శాఖ అధికారులు "నిద్ర లేచి జరుగుతున్న మోసాలపై చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

### -3 నెలలకు 4:5 లక్షలు వసూల్

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో తూనికలు కొలతల శాఖ అధికారులు పేరిట ప్రతి త్రైమాసికానికి 1500/ రూపాయలు, సుమారు 300/మంది వద్ద నుంచి నాలుగున్నర లక్షల రూపాయలు ఫీజు రూపంలో వసూల్ చేస్తున్న తూనికలు కొలతల శాఖ అధికారులు " పరివేక్షన మాత్రం మర్చిపోయారు.అసలు వీళ్ళు తూనికలు కొలతల శాఖకు చెందిన సిబ్బందేనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే




సదరు లైసెన్స్ దారుడుకి తూనికలు కొలతల శాఖకు చెందిన ఫాం లో ఎటువంటి (స్టాంప్) రాజముద్ర సంతకం లేకపోవడంతో పలు అనుమానాలకు దారితీస్తోంది. అసలు,నకిలీ అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు మార్కెట్ వర్గాలు.తూనికలు కొలతల శాఖకు చెందిన ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి పేరు,ఫోన్ నెంబర్ బోయిన్ పల్లి మార్కెట్ ప్రాంగణంలో వివరాలు పొందుపరిస్తే అందరికి బాగుంటుందని పలువురు



అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా మార్కెట్ అధికారులు, తూనికలు కొలతల శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేస్తే మార్కెట్లో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఖరీదు దారులు డిమాండ్ చేస్తున్నారు.

### - బోయిన్ పల్లి మార్కెట్ సెక్రటరీ

వివరణ: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో ఎవ్వికైనా ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా లిఖితపూర్వకంగా మార్కెట్ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే మార్కెట్లో తూకం విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. ఒక వేళ కమీషన్ ఏజెంట్ లు "డిజిటల్ వెయిట్"ద్వారా మోసాలకు పాల్పడితే వ్యవసాయ మార్కెటింగ్ చట్టం ప్రకారం 1969 యాక్ట్ కింద చర్యలు తప్పవని హెచ్చరించారు బోయిన్ పల్లి మార్కెట్ గ్రేడ్ వన్, స్పెషల్ గ్రేడ్, సెక్రటరీ ఎం.వేంకన్న పేర్కొన్నారు. మరో విషయం ఏమిటంటే "డిజిటల్ వెయిట్" లో జరుగుతున్న మోసాలు వాస్తవమైతే "తూనికలు కొలతల శాఖ అధికారులకు కూడా సమాచారం ఇస్తామన్నారు.

# మాల ధారణపై హైదరాబాద్ పోలీసుల ఆంక్షల వివాదం

**- డీజీపీ ఆఫీస్ ముట్టడికి స్వాముల యత్నం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయం వద్ద గురువారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విధి నిర్వహణలో ఉన్న కాంచన్‌బాగ్ ఎస్ఐ కృష్ణకాంత్ అయ్యప్ప మాల ధరించినందుకు ఆయనకు ఉన్నతాధికారులు మెమో జారీ చేయడాన్ని నిరసిస్తూ అయ్యప్ప స్వాములు, బీజేవైఎం కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఎస్ఐకి ఇచ్చిన మెమోను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీజీపీ ఆఫీస్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ పిలుపు మేరకు భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, బీజేవైఎం కార్యకర్తలు డీజీపీ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించగా, ముందుగానే మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలీసు యూనిఫాంపై ఇలాంటి ఆంక్షలు విధించడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆందోళనకారులు ఆరోపించారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి మెమోను ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు పలువురు ఆందోళనకారులను అరెస్టు చేసి సమీప పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనతో నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# హాంగ్‌కాంగ్‌లో భారీ అగ్నిప్రమాదం

**- 65కి పెరిగిన మృతుల సంఖ్య**



**హాంగ్‌కాంగ్ (ప్రశ్న న్యూస్)** హాంగ్‌కాంగ్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చింది. వాంగ్ ఫుక్ కోర్టు రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో చెలరేగిన మంటల్లో మృతుల సంఖ్య 65కి చేరింది. మృతుల్లో ఒక అగ్నిమాపక సిబ్బంది కూడా ఉన్నారు. మరో 70 మందికి పైగా గాయపడ్డారు. అయితే ఈ పెను విషాదం మధ్య ఓ అద్భుతం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన 24 గంటల తర్వాత ఒక వ్యక్తిని సహాయక సిబ్బంది ప్రాణాలతో కాపాడారు. గురువారం మధ్యాహ్నం 32 అంతస్తుల ఈ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో మంటలు చెలరేగాయి. నిర్మాణ పనుల కోసం ఏర్పాటు చేసిన వెదురు పరంజాలు, ప్రతి అంతస్తులో అమర్చిన అత్యంత సులభంగా మండే ఫోమ్ బోర్డుల కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. దీన్ని అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యంగా పరిగణిస్తున్నారు. గత 50 ఏళ్లలో హాంగ్‌కాంగ్‌లో ఇదే అత్యంత తీవ్రమైన భవన ప్రమాదం కావడం గమనార్హం. సుమారు 1,200 మంది అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. భవనం కూలిపోతుందనే భయం, తీవ్రమైన వేడి, కూలిపోయిన పరంజాలు వంటి సవాళ్ల మధ్య వారు ప్రాణాలను పణంగా పెట్టి పనిచేశారు. ఈ క్రమంలోనే నిన్న సాయంత్రం 16వ అంతస్తులో చిక్కుకుపోయిన వ్యక్తిని 24 గంటల తర్వాత ప్రాణాలతో బయటకు తీశారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉంది. ఇంకా 24 మందికి పైగా గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. చాలా మంది నివాసితులు తమ ఫ్లాట్‌లలో అలారమ్‌లు మోగలేదని, మంటలను చూశాకే బయటకు పరుగులు తీశామని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి నిర్మాణ కంపెనీకి చెందిన ఇద్దరు డైరెక్టర్లు, ఒక కన్సల్టెంట్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చింది. ప్రస్తుతం ప్రమాద కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

# అక్రమ నిర్మాణాలపై వార్తలు రాస్తే కేసులు పెడతారా.? : వడ్లూరి శంకర్ బాబు

**- అవినీతి అక్రమాలు చేసే సిబ్బంది,అధికారులను వదిలేసి రిపోర్టర్ల పై కేసులా.?**

**- అధికారులు సిబ్బంది బ్యూటీ నిబద్ధత న్యాయబద్ధంగా చేస్తే పత్రికలలో కథనాలు ఎందుకు వస్తాయి**

**- ప్రభుత్వ అధికారుల సిబ్బంది అవినీతి అక్రమాలపై రాయడం నేరమా.?**

**- కాప్రా సర్కిల్లో అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోరా.?**

**- అక్రమ నిర్మాణాలపై దినపత్రికలో ప్రచురిస్తే కేసులు పెడతామని భయపట్టిస్తారా.?**

**- కాప్రా సర్కిల్లో అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న జోనల్ కమిషనర్**

**- ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి సిబ్బంది అధికారులు కోట్లు గడిస్తా లేరా.?**

**- చైన్ మాన్ లు, న్యాక్ ఇంజనీర్ల కనుసైగల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు**

**- అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇవ్వరు, చర్యలు తీసుకోరు. లంచాలు తీసుకోకుండానే ఇలా చేస్తున్నారా?**

**- మీ డ్యూటీ మీరు చేయమంటే రిపోర్టర్ల పై కోపమెందుకు, కేసులు పెడతామని భయపెట్టడం ఎందుకు.?**

**- రిపోర్టర్లు అవినీతి అక్రమాలను తెలుగులోకి తీసుకురాకుంటే నీతి న్యాయం కనుమరుగు కాక తప్పదు**

**- పోలీసులను అడ్డుపెట్టుకొని అవినీతి అక్రమాలు చేయడం అధికారులకు రాజకీయ నాయకులకు సాధారణంగా మారిందా.?**

**- అధికారుల, సిబ్బంది ఫోటో లు పెట్టి రాసే పద్ధతి జర్నలిజంలో ఉంది, అసలు ఈ విషయం తెలుసా మీకు**

**- సీజ్ చేసిన భవనాలు తిరిగి నిర్మాణాలు జరుగుతుంటే మీ అవినీతికి నిదర్శనం కాదా**






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ అధికారులకు, రాజకీయ నాయకులకు ఇటీవల రిపోర్టర్లు అంటే చాలా కోపం వస్తుంది. ఎందుకంటే వాళ్లు చేసే అవినీతి అక్రమాలను అడుగడుగున అడ్డుకుంటూ సమాజానికి తెలియజేయడం రిపోర్టర్లకు శాపంగా మారింది. దీనిని కట్టడి చేయడానికి రిపోర్టర్ల పై నకిలీ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం కొంతమంది ప్రభుత్వ అధికారులకు, రాజకీయ నాయకులకు పైశాచిక ఆనందంగా మారింది. పోలీసులు కూడా మంచి చెడు పర్యవేక్షించకుండా రిపోర్టర్లు అనగానే టక్కున కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమో వాళ్ళ విజ్ఞతకే తెలియాలి. సమాజంలో జరిగే అవినీతి అక్రమాలను జర్నలిస్ట్ అనేవాడు బయటికి తీయకుంటే అసలు సమాజం ఎంత నష్టపోతుందో, సమస్యలు ఎదుర్కొంటుందో ఒకసారి ఊహించుకుంటే ఒళ్ళు గగుర్లు పొడుస్తుంది. కోట్ల ప్రభుత్వ ఆస్తులను రక్షించేది జర్నలిజమే. ప్రజలు పడే కష్టాలను వెలుగులోకి తీసుకొచ్చేది జర్నలిజమే. అధికారుల నిర్లక్ష్యం బాధ్యతారహిత్యం అవినీతి అక్రమాలను ప్రశ్నించి వెలుగులోకి తీసుకొచ్చేది జర్నలిజమే. ప్రభుత్వ అధికారులు లక్షల జీతాలు తీసుకొని ఉద్యోగ ధర్మాన్ని అమ్ముకుంటూ విధులను కాలరాస్తూ ధనార్జనే ధ్యేయంగా ఉద్యోగ ధర్మం పాటించకుండా అధర్మానికి పాల్పడుతున్న వాళ్లపై రాస్తే చిరుబుర్రు లాడుతున్నారు. మరి దీనికి కారణం వ్యవస్థలో కొన్ని లోపాలు దీనికి పోలీసు శాఖను అడ్డం పెట్టుకొని జర్నలిస్టులు వార్తలు రాయకుండా బెదిరించడం కొంతమంది ఆనవాయితీగా పెట్టుకున్నారు. ఇక కొంతమంది అధికారులు, నాయకులు అయితే కులాన్ని అడ్డం పెట్టుకొని జర్నలిస్టులను బెదిరిస్తున్నారు దీనికన్నా దరిద్రం ఇంకోటి ఉంటుందా.? అధికారికి కులం ఉంటుందా.? ప్రభుత్వ అధికారి అన్నట్లుగానే రిపోర్టర్లు ప్రజలు చూస్తారు. అధికారి ఏ కులమైతే ఫిర్యాదుదారులకు, రిపోర్టర్లకు ఏం సంబంధం.? కులాన్ని అడ్డం పెట్టుకొని అవినీతి అక్రమాలు చేస్తూ రిపోర్టర్లు బెదిరించే అత్యంత నీచస్థితికి దిగజారి పోయారు కొంతమంది అధికారులు. రాజకీయ నాయకులు, అధికారులు డబ్బు సంపాదించడానికి చాలా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిని వెలుగులోకి తెచ్చేదే జర్నలిజం కానీ నేడు ఆ జర్నలిజం భయానికి గురవుతోంది కొంతమంది మూరు?ల వల్ల. లేనిపోని అక్రమ కేసులు పెట్టి వేధించడం పిశాచాల ఆనందం వలె కొంతమంది ఇలా చేస్తున్నారు. గుమ్మడికాయ దొంగలు అంటే భయపడి అక్రమ కేసులు పెట్టే దొంగ వెధవలు ఉన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై దినపత్రికలో ప్రచురిస్తే రిపోర్టర్ల పై కేసులు పెడతామని టౌన్ ప్లానింగ్ అధికారులు రాజకీయ నాయకులు చైన్ మెన్ లు, న్యాక్ ఇంజనీర్ల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని టీజేఎస్ఎస్ సంయుక్త కార్యదర్శి వడ్లూరి శంకర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాల సంపాదనే టౌన్ ప్లానింగ్ అధికారులకు వరంగా మారిందని వీరికి తోడు రాజకీయ నాయకులు అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని వీరిద్దరి కనుసైగల్లో గ్రేటర్ హైదరాబాదులో భారీ అక్రమాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నిర్మాణాలు చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారుల రాజకీయ నాయకుల జేబులో అక్రమ సంపాదన వేసుకుంటున్నారని ప్రభుత్వానికి నష్టం చేస్తున్న వారిపై ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై ముఖ్యమంత్రి మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని టీజేఎస్ఎస్ నాయకుడు శంకర్ బాబు కోరుతున్నారు.

### కాప్రా సర్కిల్ పై జోనల్ కమిషనర్ పర్యవేక్షణ లేదా.?

కాప్రా మున్సిపల్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నేరెత్తనట్లు వ్యవహరించడంతో ఇదే అదునుగా చైన్ మెన్ లు, న్యాక్ ఇంజనీర్లు అందిన కాడికి దండుకొని డ్యూటీ సక్రమంగా చేయడం లేదని దీనిపై జోనల్ కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భారీ స్థాయిలో కాప్రా మున్సిపల్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రభుత్వ ఆదాయానికి కూడా భారీగా గండికోడుతున్నారని ఇంత భారీ స్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతుంటే జోనల్ కమిషనర్ నిద్రపోతున్నారా.? అని ఆయన ప్రశ్నించారు. వివిధ దినపత్రికల్లో ప్రచురించిన వాటిపై అధికారులు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని, ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా టౌన్ ప్లానింగ్ అధికారులు సీజింగ్ చేసి సెటిల్మెంట్లు చేసుకుంటున్నారా.? అక్రమ నిర్మాణదారుడు సీజింగ్ బోర్డులను తొలగించి పనులు చేపడుతున్నారని, సీజింగ్ బోర్డులను తొలగించి నిర్మాణదారులు నిర్మాణ పనులు చేస్తుంటే మరి చైన్ మెన్ పర్యవేక్షించకుండా నిర్మాణ పనులు అడ్డుకోకుండా నిద్రపోతున్నాడా లేక చోద్యం చూస్తున్నాడా డ్యూటీ చేయడం లేదా అని శంకర్ బాబు ప్రశ్నించారు. చైన్ మెన్ లంచాల దాహానికి ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ పూర్తిగా అక్రమ నిర్మాణాలతో నిండిపోయిందని అవినీతి చేయడమే అధికారుల డ్యూటీనా చర్యలు తీసుకోకుండా అధికారులు నిద్రపోవడం ఎంతవరకు సమంజసంమన్నారు. సెక్షన్ ఆఫీసర్, ఏసిపి, డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే మీరు కూడా విధుల పట్ల నిర్లక్ష్యం చేయడమే అంటూ మండిపడ్డారు. డ్యూటీ సక్రమంగా చేయకుండా కాలక్షేపం చేస్తున్న సిబ్బందిపై పత్రికలో కథనాలు వస్తే రిపోర్టర్ల పై కేసులు పెడతామంటూ బెదిరించే నీచ స్థాయికి కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది దిగజారడం విచిత్రంగా మారింది మీ డ్యూటీ మీరు చేయమంటే కూడా చిరుబుర్రు లాడడం ఏమిటని దానిపై డిప్యూటీ కమిషనర్ అధికారులు బాధ్యతారహిత్యం వల్లే కాప్రా సర్కిల్ పూర్తిగా అక్రమాలకు అవినీతికి అడ్డగా మారిందని శంకర్ బాబు మండిపడ్డారు. ఇదంతా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కేశవ పాటిల్ వైఫల్యమే అని జోనల్ కమిషనర్ గా ఆయన పూర్తిగా విఫలం చెందారని శంకర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### విజిలెన్స్ విచారణ చేపట్టండి.. చర్యలు తీసుకోండి



కాప్రా మున్సిపల్ సర్కిల్లో నిర్మాణాలపై ప్రజల ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారని భారీగా లంచాలు తీసుకొని నిర్మాణదారులకు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వత్తాసు పలుకుతున్నారని ప్రభుత్వాదానికి గండి కొట్టి అక్రమ దారులకు వత్తాసు పలుకుతున్న టౌన్ ప్లానింగ్ చైన్ మెన్, న్యాక్ ఇంజనీర్ల పై, అధికారులపై చర్యలు తీసుకోవాలని గతంలో కూడా ఇక్కడ న్యాక్ ఇంజనీర్లు భారీగా అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యం చేశారని అందుకోసమే వాళ్ళని ఉద్యోగం నుండి కమిషనర్ తొలగించారని ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న న్యాక్ ఇంజనీర్లు కూడా విధుల పట్ల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని అక్రమ నిర్మాణాలకు సకాలంలో నోటీసులు కూడా జారీ చేయకుండా సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చైన్ మెన్ గా విధులు నిర్వహించడానికి కనీస అర్హత లేని వ్యక్తులను ఎలా నియమించారని యూనియన్ల వత్తిడి, నాయకుల ఫోన్లు వచ్చాయని చెప్పుకొని ప్రభుత్వ నిబంధనలు ఉన్నతాధికారులు పాటించారా అంటూ ఆయన ప్రశ్నించారు. కాప్రా సర్కిల్ పై విజిలెన్స్ విచారణ చేపట్టాలని ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టి విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న వారిపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డిని శంకర్ బాబు కోరారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588